ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 10, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

ప్రతి పంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల పిలుపు

9వ పేజీలో...




# స్థానిక సమరానికి.. కాంగ్రెస్ సై

## బీఆర్ఎస్ బేజారు

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త : స్థానిక సమరానికి కాంగ్రెస్ సై అంటుండగా, బీఆర్ఎస్ బేజారు అవుతోంది.కాంగ్రెస్ నేతలు రానున్న ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకం గా తీసుకుని ముందుకెళ్తుండగా బీఆర్ఎస్ జిల్లా నాయకత్వం మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. దీంతో జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు 1057 ఉండగా, ఎంపీటీసీ స్థానాలు 524, 42 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహిం చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. వీటిలో మొదటి విడతలో ఖమ్మం జిల్లాలోని 288 ఎంపిటిసి స్థానాలకు 20 జడ్పిటిసి స్థానాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 236 ఎంపిటిసి స్థానాలు,22 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలకు గుర్తించి ఖరారు చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నాలుగు రోజుల క్రితం ఎన్నికల షెడ ్యూల్ విడుదల చేయడంతో అధికారులు పోలింగ్ నిర్వహణ పనిలో నిమగ్నమయ్యి ఉన్నారు.



ఈనెల 11వ తేదీన పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటించాలని వాటిపై అభ్యంతరాలను కూడా అదే రోజు స్వీకరించాలని,13వ తేదీన ఆయా రాజకీయ పార్టీల తో సమావేశాలు నిర్వహించి,14 న తిరస్కరించి,15వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించాలని పేర్కొంది.ఈ కార్యక్రమాలన్నీ ఉమ్మడి జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో వేగంగా జరుగుతున్నాయి.ఒకవైపు

2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో.. భారీ ఎన్‌కౌంటర్

## 31 మంది మావోయిస్టులు మృతి

- ఇద్దరు జవాన్లు మృతి
- మరో ఇద్దరి గాయాలు, పరిస్థితి విషమం
- ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియాలో ఘటన
- ఛత్తీస్‌గఢ్ మహారాష్ట్ర భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్
- ఈఏడాదిలో ఇప్పటి వరకు 80 మంది మృత్యువాత
- మృతుల్లో అగ్రనేతలు..?

చర్ల : ఫిబ్రవరి 9 ( ప్రభాతవార్త )

వరస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం రక్తమోడుతుంది.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విధంగా మాటలు నిజం అయ్యేలా కనిపిస్తుంది. తాజా సంఘటనలు చూస్తుంటే ..గడిచిన 40 రోజుల వ్యవధిలో వివిధ ఎన్ కౌంటర్లలో



2వ పేజీలో...



2వ పేజీలో...

# ఇంజనీర్లే.. ఇసుక దొంగలు?

## చట్టాన్ని కప్పెట్టి రూ.కోట్ల సరుకు కొల్లగొడుతున్నారు

- పేటలో ప్రభుత్వ శాఖల బరితెగింపు
- ఎన్ఆర్ఇజిఎస్ రహదారులకు వాగుల తవ్వకాలు
- వేల టన్నుల శ్యాండ్ అక్రమ రవాణా
- కార్పొరేట్ కాంట్రాక్టర్లకు ఉపాధి తాకట్టు
- రెవెన్యూ-మైనింగ్ శాఖల నిబంధనలు బుట్టదాఖలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

వ్యక్తులెవరో తమ అవసరాలకు ఇసుకని సమకూర్చుకుంటే, ఇళ్లో ఇంకేదో కట్టుకోడానికని సర్దుకోవచ్చు. ఈలాంటి సందర్భాల్లో రూల్స్-రెగ్యులేషన్స్ అంటూ అడ్డంకులు సృష్టిస్తే ధర్మం కాదు. కానీ పలు ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగాల్లో రూ.కోట్ల అంచనాలతో నిర్మితమవుతున్న కాంక్రీట్ వర్కులకు కూడా నిబంధనలకు నిప్పెట్టిమరీ.,వాగుల్లోని ఇసుకను దోచేస్తుంటే వీళ్ళని

# స్థానిక సమరానికి కాంగ్రెస్ సై

**(మొదటి పేజీ తరువాయి..)**

అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయ్యి ఉంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎక్కడికక్కడ సభలు, సమావేశాలు నిర్వహించి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపే పనిలో పడ్డారు. బిఆర్ఎస్ నాయకత్వం ఇప్పటి వరకు ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఈఎన్నికలపై గెలుపే లక్ష్యంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టలేదు. దీంతో ఆపార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం కనిపిస్తోంది. జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అలాగే మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆయా నియోజజవర్గాల్లో పర్యటించి ఎన్నికల కు కార్యకర్తలను సన్నద్ధం చేసే పనిలో ఉన్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకత్వం ఉమ్మడి జిల్లాలో తమ రాజకీయ కార్యకలపలాను పడకేసింది. మాజీ సీఎం కేసీఆర్ పై ఉండే సానుభూతి పవ నాలు గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయనే ఆలోచన ధీమాతో ముఖ్య నాయకులు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అసెంబ్లీ స్థానాల్లో 9 గెలుపొందగా... భద్రాచలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్న రెండు ఎంపీ స్థానాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ చేజిక్కిచుకుంది. దింతో జిల్లాలో ఆపార్టీ తరుపున గెలుపొందిన వారెవరు లేకపోవడంతో, ఓడిపోయిన అభ్యర్థులకే నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించింది. వీరు సైతం ఇంకా జనరల్ ఎన్నికల కు నాలుగేళ్ళ సమయం ఉన్నందున ఇప్పటి నుంచే తమకు ఎందుకన్నట్లుగా భావిస్తున్నారు. అలాగే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేయడం వారిని గెలిపించుకునేందుకు బాధ్యత తీసుకోవడం అంటే వ్యయ ప్రయాసల తో కూడుకున్న అంశం కావడంతో, స్థానిక బిఆర్ఎస్ నేతలు సైతం మోన వ్రతం వీడటం లేదు. ఈ రెండు జిల్లాలో మాజీ మంత్రిగా పనిచేసిన పువ్వాడ అజయ్ కుమార్ అప్పుడప్పుడు వచ్చి కార్యకర్తలకు అండగా ఉంటానని మాటలు చెప్పి అదృశ్యమై పోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవలం పినపాక నియోజకవర్గానికి నేతగా పరిమితమై పని చేస్తున్నారు. దింతో ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ రాజకీయ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ కు గట్టి పట్టున్నప్పటికి ఉమ్మడి జిల్లాలో ముందుకు నడిపే రథసారథి కరువయ్యారు. అధికార కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చెందిన వైఫల్యాలపై నిలదీసే నాయకుడు కరువయ్యారని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఇదిలా ఉంటె కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఆయా శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధిస్తామనే ధీమాతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

**(మొదటి పేజీ తరువాయి..)**

సుమారు 80 మందికి పైగా మావోయిస్టులు మృత్యువాత పడ్డారు..తాజా గా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఇంద్రావతి నేషనల్ ఏరియా పార్క్ అటవి ప్రాంతంలో ఆదివారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లు మృతిచెందారు. మరో ఇద్దరు జవాన్లకు గాయాలయ్యాయి. నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో ఇంద్రావరి ఏరియా కమిటీతో పాటు మరికొందరు మావోయిస్టు అగ్రనేతలు సమావేశం అయ్యారన్న ఇంటిలిజెన్సీ ( నిఘా వర్గాల ) సమాచారం మేరకు బీజాపూర్ దంతెవాడ జిల్లాలకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ సిఆర్పీఎఫ్ బలగాలతో పాటు మహరాష్ట్ర కు చెందిన సి60 బలగాలు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టాయి. మావోయిస్టు లే లక్షంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టిమ భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య హోరాహోరీగా ఎదురుకాల్పు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందగా మరో ఇద్దరు జవాన్లకు గాయలైయ్యాయి. గాయపడిన జనాన్లను హుటాహుటిన హెలికాప్టర్ సహాయంతో బీజాపూర్ జిల్లా హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఈ ఘటన పై బస్తర్ ఐజి సుందర్ రాజ్.పి బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ లు మీడియా తో మాట్లాడారు. ఎన్ కౌంటర్ లో 31 మంది మావోలు చనిపొయారని మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. మావోయిస్టులపై భద్రతా బలగాలు పై చేయి సాదించాయని ఎన్ కౌంటర్ మృతిచెందిన వారిని గుర్తు పట్టే ప్రక్రియ కొనసాగుతుందని మరిన్ని వివరాలు తర్వాత తెలియజేస్తామని అన్నారు. సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. కాగా గడిచిన ఏడాది కాలంలో ఇదే అతిపెద్ద ఎన్ కౌంటర్ కావడం గమనార్హం. గడిచిన 14 నెలల వ్యవధిలో ఇప్పటి వరకు 274 మంది మావోయిస్టులు మృతిచెందగా 1169 మందిన అరెస్టు చేయగా 970 మంది లొంగిపొయినట్లు ఘనాంకాలు తెలుపుతున్నాయి..మావోల పై దాడులు కొనసాగుతాయి... చత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శచ్మత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోలపై నిత్యం దాడులు జరుగుతాయని మావోయిస్టు రహిత చత్తీస్‌గఢ్ నే ఎజండా ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోంశాఖ మంత్రి విజయ్ శర్మ అన్నారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియా లో అధివారం ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ పై ఆయన మాట్లాడారు. మావోయిస్టు లపై మా బలగాలు పట్టు సాధించాయని 31 మంది చనిపొయిన ఘటన భద్రతా బలగాల విజయంగా పేర్కొన్నారు.

అయితే మావోల జరిపిన కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మృతిచెందడం భాదకరం అన్నారు మృతిచెందిన జవాన్లకు నివాళి అర్పిస్తు వారి పొరాట పటిమను కొనియాడారు. మావోయిస్టుల అణివేతకు నిరంతరం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

ఎన్ కౌంటర్ ఘటన ప్రదేశం పెద్ద ఎత్తున ఆయుధాలు లభ్యం అయ్యాయని తి47 303 రైఫిల్ ఇన్సాస్ బిజిఎల్ రాకెట్ లాంఛర్లు వంటి అత్యాధునికమైన ఆయుదాలు లభ్యం అయ్యాయని అన్నారు.



## మూడోరోజు అదే జోష్..

**- హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు**

**- గెలుపే లక్ష్యంగా పాల్గొన్న జట్లు**

**- వార్తా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 9 – ప్రభాతవార్త:** వార్తా తెలుగు దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గత మూడు రోజులుగా జరుగుతున్న వార్తా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన లభిస్తోంది. అందరి మన్ననలు అందుకుంటోంది. పత్రికా రంగంలో వార్తా పత్రిక ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తోందని పలువురు చెప్పుకుంటున్నారు. కేవలం వార్తలకే పరిమితం కాకుండా తనవంతుగా అన్ని శాఖల వారిని ఏకంగా చేసి ఒకే వేదికపై అందరినీ కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రసంసిస్తున్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వార్తల సేకరణ, ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ ఎప్పుడూ బిజీగా ఉన్నా కానీ వార్షికోత్సవం సందర్భంగా ఇలా ఆటవిడుపులా క్రీడా పోటీలు నిర్వహించడం, దిగ్విజయంగా జరిపించడం అభినందనీయమని పలువురు చెప్పుకుంటున్నారు.

**- మూడోరోజు అదే జోష్..**

వార్తా పత్రిక 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ నుంచి వార్తా వీఐపీ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. మీడియాతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల జట్లను ఇందులో భాగస్వామ్యం చేస్తూ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తోంది. అయితే ఆదివారం మూడో రోజు కూడా అదే జోష్‌తో జట్లుతలపడ్డాయి. ఖచ్చితంగా ప్రత్యర్థి జట్టుపై గెలవాలనే తలంపుతోనే క్రీడాకారులు తలపడుతున్నారు. గెలుపే లక్ష్యంగా టార్గెట్‌ను చేరుకునేందుకు ఆడుతున్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. ఫీల్డర్లకు బాల్‌ను దొరకకుండా ఉండేందుకు అదును చూసి బంతిని బౌండరీ వైపు పంపిస్తున్నారు. మీడియా వర్సెస్ వైద్యుల జట్టు తలపడగా మీడియా1 జట్టు విజయం సాధించింది. సెకండ్ మ్యాచ్‌లో పోలీసులు వర్సెస్ విద్యుత్‌శాఖ జట్లు తలపడ్డాయి. పోలీస్ టీమ్ విజేతగా నిలిచింది. మూడో మ్యాచ్‌లో కలెక్టరేట్ వర్సెస్ సింగరేణి జట్లు తలపడ్డాయి. కలెక్టరేట్ జట్టు విజయం సాధించింది. సోమవారం ఉదయం మ్యాచ్‌లో పోలీస్ వర్సెస్ కలెక్టరేట్ టీమ్ తలపడాయి. మీడియా1 జట్టుతో గెలిచిన టీమ్ ఫైనల్ ఆడనుంది.

# ఇంజనీర్లే ఇసుక దొంగలు ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏమనాలి. అశ్వారావుపేట పట్టణంలో ఇప్పుడదే జరుగుతున్నది. ఓ బడా కాంట్రాక్టర్ పట్టణంలో సిసి రోడ్లు వేస్తున్నారు. అత్యాధునిక శక్తివంతమైన మిషనరీలు వాలిపోయి., శరవేగంగా పనులు ముగించేస్తున్నాయి. గంటల వ్యవధిలోనే చకచకా కాంక్రీట్ వేసేస్తున్నారు. ప్రజా సౌకర్యార్థం ఈ పర్యవసానాన్ని అందరూ ఆహ్వానించాల్సిదయినీ, ఇంజనీర్లే వాగుల్లోని ఇసుకను దోచేయడం దారుణమైన విషయం. వందలాది ట్రాక్టర్లు పగలూ రాత్రీ ఈ కార్పొరేట్లకు సరుకు రవాణా చేస్తున్నాయి. ఎవరైనా పేదవాడు ఓ ట్రాక్టర్ ఇసుక తెచ్చుకుంటే సీజ్‌చేసి పారేసే యంత్రాంగం, కళ్లముందు వేల టన్నులు దోపిడీ అవుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నది. ఏదైనా అంటే ప్రభుత్వ కార్యక్రమం కదా అంటూ దీర్ఘాలు తీస్తున్నారు. దీనిక్కూడా రూల్స్ పాటించాల్సిందే. కాంట్రాక్టర్లు అడ్డగోలుగా వాగువంకల్లోని ఇసుకను వాళ్లిష్టంవచ్చినట్లు సేకరించరాదు. అది నేరం కూడా. అసలీ నిబంధనలేమిటో చూద్దాం.

**ప్రభుత్వ ప్రాజెక్టులకూ అనుమతులు కావాలి**

మైన్స్ అండ్ మినరల్ శాండ్ పాలసీ ఎమెండ్‌మెంట్ (శ్యాండ్ మైనింగ్ రూల్స్–2015) జీఓ నెంబర్: 3 తేది: 08.01.2025 ద్వారా ఇసుక సేకరణకు అనేక నిబంధనలను తెలంగాణా సర్కార్ అందుబాటులోకి తెచ్చింది. దీని ప్రకారం ఇసుక వెలికితీత–రవాణా (ఎక్స్‌ట్రాక్షన్‌అండ్‌ట్రాన్స్‌పోర్ట్) ఎడ్మినిస్ట్రేటివ్ మెకానిజాన్ని రూపొందించారు. దీనిప్రకారం ముందుగా భూగర్భజలవనరుల వారి ఫీజిబిలిటీ సర్టిఫికెట్ అనివార్యం. ఇది వాల్టాఏక్ట్–2004 కి లోబడి ఉంటుంది. “జియో కో ఆర్డినేట్స్” ద్వారా ఇసుక లభ్యత ప్రాంతాలు, వాటి నాణ్యత, మందం, సేకరణకు అవసరమైన విధివిధానాలు ఇవన్నీ అదే డిపార్ట్‌మెంట్ తయారుచేయాలి. ఈ జిఓ లోని రూల్ 4(1)(డి) క్లాజ్ 5(2) లో సీనరేజ్ చెల్లింపులు, వేబిల్లుల జారీ, ఎడి మైన్స్–జియొలాజికల్ డిస్పాచ్ తదితర అంశాలు ఎలా అవలంబించాలో చెబుతూ దీనికి ఫాం–ఎస్–1 ని వినియోగించాలని సూచించారు. ఇంతకీ ఇందులో స్థూలంగా చెప్పిందేమంటే ఖచ్చితంగా జిల్లా కలెక్టర్–మైనింగ్ విభాగాల అనుమతులు లేకుండా ఎట్టిపరిస్థితుల్లోనూ ఇసుక సేకరణ రవాణా నిషేధమని స్పష్టం చేశారు. కాగా ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నిర్మించే సిసి రహదారులు ఇత్యాది కాంక్రీట్ పనులకు సయితం అడ్డగోలుగా వ్యవహరించరాదని జిఓ చెబుతున్నది. అందుకు నిర్దేశిత నిబంధనలిలా ఉన్నాయి. ఏదేని గవర్నమెంట్ వర్కులకు కూడా తెలంగాణా స్టేట్ మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టిఎస్ఎండిసి) మాత్రమే ఇసుకని సమకూరుస్తుంది. ఇందుకు జిల్లాస్థాయి శ్యాండ్ కమిటి (డిఎల్ఎస్‌సి) సహకరిస్తుంది. మైనింగ్ ప్లాన్, పర్యావరణ క్లియరెన్స్‌లు వాల్టాచట్టానికి లోబడి సేకరణ, ఇవన్నీ పూర్తిచేసుకుని, చివరికి మినరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ వారు ప్రభుత్వ శాఖల సివిల్‌పనులకు అవసరమైన ఇసుకను స్టాక్‌యార్డ్‌లో నిల్వచేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా మాత్రమే ప్రభుత్వ ప్రాజెక్టులకు శ్యాండ్ సప్లయ్ చేయాలి. కాగా ఆయా ఇంజనీరింగ్ విభాగాలు తమకు ఇసుక ఎన్ని టన్నులు కావాలో ముందుగానే అంచనాలు తయారుచేసి టిఎస్ఎండిసికి నివేదించాలి. ఇది విధానం మరి ఇవేమీ పాటించకుండా, ఇంజనీర్లు తమ ఇష్టానుసారం వాగుల్లోని ఇసుకను తోడేసుకుంటుంటే, దీన్ని దోపిడీ అని కాక మరేమంటారు ? ప్రభుత్వ పథకాలైనంత మాత్రాన వాగుల్ని కబ్జాచేయడానికి వీల్లేదు

**వందల ట్రాక్టర్ల అక్రమ రవాణా**

అశ్వారావుపేట పట్టణంలో గడచిన కొద్ది రోజులుగా వందలాది ట్రాక్టర్లు వేల టన్నుల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నాయి. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం పనులకు విచ్చలవిడిగా ఈ తోలకాలు సాగుతున్నాయి. వాగులన్నీ ఖాళీ అవుతున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న సిసి రహదారులకు వేల టన్నుల ఇసుక కావాలి. కానీ సంబంధిత ఇంజనీర్లు ముందుగా టిఎస్ఎండిసి కి ఇండెంట్ పెట్టలేదు. హడావిడిగా ఎస్టిమేషన్లు తయారుచేసి పనులు మొదలెట్టేశారు. కొందరు కార్పొరేట్ దిగ్గజాలు దిగిపోయి, వర్కుల్ని హైజాక్‌చేసి, పగలూ రాత్రీ తేడాలేకుండా అడ్డగోలుగా బరితెగించి ఇసుకని దోచేసుకుంటున్నారు. వాల్టా ఏక్ట్ నిబంధనలకు విరుద్ధంగా మితిమీరి తవ్వకాలు సాగిస్తున్నారు. వీళ్ళకి ఇక్కడ అడ్డూఅదుపూలేదు. అడిగేవారు లేరు. ఎంత లోతంటే అంతా డిగ్గింగ్ చేసేస్తున్నారు. శక్తివంతమైన జెసిబిలు వాగువంకలన్నింటినీ తొలిచేస్తున్నాయి. తమకు కాంగ్రెస్ పెద్దల అండదండగలున్నాయంటూ విర్రవీగుతున్నారు. ఇన్ని వేల టన్నుల ఇసుక ఒక్క అ న ం తా ర ం వాగునుంచే ఎలా తెస్తున్నారో అర్థం కావడంలేదు. ఖచ్చితంగా ఈ రహదారులకు వాగుల్లోని ఇసుకనే వాడారనడానికి ప్రభాతవార్త సమస్త ఆధారాలున్నాయి. ఇది చాలా పెద్ద కుంభకోణం. దీనిపై మరిన్ని లోతైన ఆసక్తికర అంశాలను వెల్లడించడం జరుగుతుంది. ఏ కాంగ్రెస్ నాయకులు ఈ కార్పొరేట్ కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతారో చూద్దాం. ఖమ్మం–రాజమండ్రి అలానే భద్రాచలం రోడ్ విస్తరణ పనులకు సంబంధించి కూడా అనేక లొసుగులు బయటపడుతున్నాయి. కళ్ళు మూసుకున్న ఆర్అండ్‌బిని నిద్రలేపాల్సిందే.

# శైలో బంకర్ భారీ నుండి కాపాడండి

## దుమ్ము ధూళి నీ ఆపండి...
## . సింగరేణి అధికారులను నిలదీసిన కాలనీవాసులు...



*సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*


సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ప్రజలు పక్కనే ఉన్న సైలో బంకర మూలంగా దుమ్ము ధూళి వల్ల నాన ఇబ్బందులు పడుతున్నామని ఆదివారం అంబేద్కర్ కాలనీవాసులు సింగరేణి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సైలో బంకర్ ప్రభావం మూలంగా ప్రతిరోజు ఇక్కడ నుంచి రైలు వేగన్లలో బొగ్గు లోడు చేసే సమయంలో దుమ్ము ధూళి పైకి లేచి మా ఇళ్లలో మరియు లోన కూడా దుమ్ము రావడంతో నానా ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందున్న ప్రతి చెట్టు నల్లగా మసిబారి, ఇంట్లో ఏ వస్తువు ముట్టుకున్నా నల్లగా మసిమారి ఉంటుందని, ఈ దుమ్ము ధూళి వళ్ళ ఆరోగ్యాలు కూడా బాగో లేక నాన అవస్థలు పడుతున్నామని శనివారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజుకు మా సమస్యల గురించి వివరించటం జరిగిందని కాలనీ బాధితులు తెలిపారు. అంబేద్కర్ కాలనీ వాసులు యొక్క సమస్యలను విని జిఎం సాలెం రాజు ప్రాజెక్టు అధికారులను మీ కాలనీ కి పంపిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు అంబేద్కర్ కాలనీకి జేవిఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, ఎంవి నరసింహారావు సిహెచ్ పి, డిజిఎం సోమశేఖర్, తదితర సింగరేణి అధికారులు ఆదివారం అంబేద్కర్ నగర్ వెళ్లడంతో కాలనీవాసులు దుమ్ము ధూళి సమస్యను తీవ్రంగా ఉందని మీరు ఎప్పుడూ రావడం పోవటం తప్ప ఈ సమస్యను పరిష్కరించడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ సమస్యనుతప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లటం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారులు ప్రహ్లాదు నరసింహారావు డీజీఎం సోమశేఖర్ లో వారికి హామీ ఇచ్చి నచ్చ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి రాజు, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు శీను, కడారి రమేష్, రామాల వెంకటేశ్వరావు, ఏమో సందీప్, రామాల నాగమణి, వాడపల్లి నాగమణి,కొండ నాగరత్నం, పాలకుర్తి పుల్లయ్య,నక్క సేమ్ షోన్, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ, పోలీసు శాఖల మధ్య లోపించిన సమన్వయం .

## . రెవిన్యూ కార్యాలయం ఆవరణ నుండి మాయమైన ఇసుక ట్రాక్టర్ కేసులో పురోగతి శూన్యం...
## 18న మాయం ... 30న చలనా....?

*ములకలపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

రెవిన్యూ కార్యలయం ఆవరణ నుండి ఇసుక ట్రాక్టర్ మాయమైందని సాక్షాత్తు మండల మేజిస్ట్రేట్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసి 20 రోజులు గడుస్తున్నా నేటికి ట్రాక్టర్ ఆచూకీ లభ్యం కాకపోవడం పలు అనుమానాలకు తవిస్తుంది. కేసు వివరాల్లోకి వెళ్లితే గత నెల 17న మూకమామిడి శివారులో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం తో ములకలపల్లి ఆర్ ఐ 2 భద్రు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. ఈ క్రమంలో తదుపరి కార్యాలయానికి రెండు రోజులు సెలవు కావడంతో, రెండు రోజుల తరువాత కార్యాలయానికి తిరిగి వచ్చిన అధికారులకు ఆవరణలో ఉంచిన ఇసుక ట్రాక్టర్ కనిపించలేదు. దీనితో జనవరి 20 న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ విషయం ఆనోట ఇనోటా మీడియాకు పొక్కటంతో పలు పత్రికలలో కథనాలు వెలువడ్డాయి. దీంతో హడావుడిగా ట్రాక్టర్ యజమనితో చలనా తీయించి కేసును ముగించే అందుకు అధికారులు శతవిధాల ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజానికి అక్రమ ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే దాని విలువ మేరకు ఎంత అపరాధ రుసుము కట్టాలో రెవిన్యూ అధికారులు సూచిస్తే ఆ మేరకు ఆ మొత్తాన్ని చలనా తీసి, ఆ చలనా ను తహశీల్దార్ కార్యాలయంలో అప్పగించి రిలీజ్ ఆర్డర్ తీసుకోని పట్టుబడిన ట్రాక్టర్ ను తీసుకెళ్ళాల్సి ఉంటుంది. కానీ ఇందుకు విరుద్ధంగా రెవిన్యూ కార్యాలయంలో నుంచి ఇసుక ట్రాక్టర్ ను ముందుగానే తీసుకువెళ్లి పదిరోజుల తరువాత బాధితుడు చలనా కట్టడం రెవెన్యూ కార్యాలయంలో పెట్టిన ట్రాక్టర్ మాయం అయ్యిందంటూ తహశీల్దార్ పిర్యాదు చేయడం చర్చానీయాంశంగా మారింది. 18న మాయం.... 30న నచలనా.....? గత నెల 20న రేవిన్యూ కార్యాలయ ఆవరణ నుంచి ట్రాక్టర్ మిస్సయిందని రెవిన్యూ అధికారులు పిర్యాదు చేస్తే నమోదు చేసుకోని దర్యాప్తు చేయాల్సిన పోలీసులు పదిరోజుల ఆలస్యంగా జనవరి 30 వ తేదీన ట్రాక్టర్ యజమాని అపరాధ రుసుము కట్టాడంటూ చెప్పుకు రావడం హస్యాస్పదం గా మారింది. రెవిన్యూ అధికారుల పిర్యాదు మేరకు ట్రాక్టర్ ను అధికారులకు తెలియకుండా ఎత్తుకువెళ్లిన వ్యక్తి పై కేసు నమోదు చేయకుండా కేవలం అపరాధ రుసుము కట్టాడంటూ చేతులు దులుపుకొన్న పోలీసుల తీరు విమర్శలకు తావిస్తోంది. ట్రాక్టర్ మాయంలో రెవిన్యూ, పోలీస్ అధికారుల పాత్ర ఉండటంతో కేసును నీరుగారుస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటన పై తగు విచారణ జరిపించాలని మండల వసూలు కోరుకుంటున్నారు. పొంతనలేని సమాధానాలు ట్రాక్టర్ మాయం ఘటన లో తహశీల్దార్ మాత్రం గత నెల 17 న సీజ్ చేసి రెవిన్యూ ఆవరణలో ఉంచిన ట్రాక్టర్ 18 న మాయం అయ్యిందని 20 వ తేదీన గుర్తించి పోలీసులకు పిర్యాదు చేసినట్లు చెపుతున్నారు. పిర్యాదు ఇచ్చిన పోలీసులు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని చెపుతున్నారు. పోలీసులు మాత్రం 30న పిర్యాదు అందిందని, అదే రోజు ట్రాక్టర్ మాయం పై విచారణ చేసి యజమానిని పిలిపించి, విచారణ చేయగా, అపరాధ రుసుము చెల్లించమంటే అపరాధ రుసుము చెల్లించి ట్రాక్టర్ తీసుకు వెళ్లినట్లు తెలిపాడని ఎస్సై తెలిపారు. ఈ విషయంలో ట్రాక్టర్ యజమాని వాదన మరోలా ఉంది ట్రాక్టర్ ను సీజ్ చేసిన వెంటనే రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి, తహశీల్దార్ ను కలిశానని, రెండు రోజులు సెలవులు ఉన్నాయి. అపరాధ రుసుము చెల్లించి ట్రాక్టర్ రిలీజ్ చేసుకోవాలని, తెలపగ, గిర్దావర్ భద్రు అపరాధ రుసుము కట్టాలని ఒక నెంబర్ వాట్సప్ చేయగా ఆ నెంబర్ తీసుకోని చలనా కోసం బ్యాంకు కు వెళ్లే సరికి సమయం



అయిపోవడంతో చలనా కట్టలేక పోయానన్నారు. కార్యాలయానికి రెండు ఆఫీసుకు ఎవరు రారు అని ట్రాక్టర్ కు రక్షణ ఉండదని ఇంటికి తీసుకెళ్ల మని అధికారులు చెప్పడంతో, తీసుకువెళ్లానన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం సరిగా లేకపోవడంతో చలనా చెల్లించలేకపోయానని తెలిపారు. జనవరి 30న ఎస్సై పిలిపించడంతో చలనా తీసి రేవిన్యూ కార్యాలయంలో చలనా అప్పగించడం జరిగిందన్నారు. ఈ కేసులో అంతా అయో మయమే... 20 న తహశీల్దార్ ట్రాక్టర్ దొంగతనం జరిగిందని పిర్యాదు చేస్తే పోలీసులు 30 న తీసిన చలానాకు విలువ ఇవ్వడం. ఆ చలానా ఆధారంగా కేసు నమోదు చేయకపోవడం. ఇన్ని రోజులు తాత్సర్యం చేస్తున్న పోలీసు అధికారుల తీరుపై తహశీల్దార్ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయకుండా ఉండటం. 20 న తహశీల్దార్ పిర్యాదు ఇచ్చినట్లు పిర్యదు కాపీ ఉంటే 30 న పోలీసులు జీడీ ( జనరల్ డైరీలో ) నమోదు చేస్తే కూడా తహశీల్దార్ ఎందుకు స్పందించకుండా ఉన్నారు అనేది శతకోటి అనుమానాల ప్రశ్న. పోలీసులు మాత్రం పిర్యాదు 30 న అందిందని అదే రోజు జీడీ లో నమోదు చేసి విచారించినట్లు చెపుతున్నారు. రెవిన్యూ అధికారులు ఇచ్చిన పిర్యాదులో 20 వ తేదీ ఉండటం కోస మెరుపు. అసలు ట్రాక్టర్ మాయం కేసులో ఈ రెండు శాఖల విధులు సక్రమంగా నిర్వర్తించకుండా నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లు వ్యవహరించినట్లు కేసును సుఖాంతం చేశారన్న ఆరోపనలు ఉన్నాయి. ఈ కేసులో నిజానిజాలు ఆ భగవంతుడికే తెలియాలి.

## నేరాలు-దారుణాలు



### మిర్చికి క్వింటాకు 25వేల రూపాయలు ఇవ్వాలి
### పివైఎల్ మండల కార్యదర్శి క్రాంతి కుమార్ డిమాండ్

*టేకులపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త:*

మండలంలోని మిర్చి సాగు చేస్తున్న రైతుల్ని ఆదుకొని మిర్చికి క్వింటాకు 25వేల రూపాయలను ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పివైఎల్ మండల కార్యదర్శి బానోత్ క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం టేకులపల్లి మండల పివైఎల్ మండల నాయకులు బానోత్ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పివైఎల్ మండల కార్యదర్శి క్రాంతికుమార్ మాట్లాడుతూ మిర్చి రైతులు చిన్నపిల్లల సాగినట్టు పెంచి పెద్ద చేసి మంచి ఎదుగుదలలో పై మందులు కొట్టడానికి అధికంగా అప్పులు చేసి పంటను పెంచిన రైతుకు తీరా పంట చేతికొచ్చాక ఇచ్చికొనే బయ్యార్లు రైతు యొక్క వెన్నుపూస తిరగదీస్తున్నారు అని వారు ఆరోపించారు. రైతులకు అన్యాయం చేయకుండా మిర్చి పంటకు క్వింటాకు 25వేల రూపాయల మద్దతు ధరను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.కోటేశ్వరరావు,సుశాంత్, కరుణాకర్ పాల్గొన్నారు.

### సంత్ సేవలాల్ జయంతిని సెలవు రోజుగా ప్రకటించాలి

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

గిరిజన సంస్కృతి రాష్ట్రం లో 40 లక్షలకు పైన జనాభా ఉన్న గిరిజన బంజారా(లంబాడీల)ది ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్" వారి జయంతికి (ఫిబ్రవరి 15) నాడు రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని లంబాడీల (బంజారా) ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర నాయకులు మూడ్ అనిల్ నాయక్ డిమాండ్ చేశారు. అనిల్ నాయక్ మాట్లాడుతూ మహారాజ్ వారి జయంతికి అధికారిక సెలవుతో పాటు, జయంతి రోజు ప్రతీ బంజారా ఆడపడుచుకు లంబాడీల అద్దాల వేషధారణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఇంటికీ అందించాలని జయంతి కోసం 10 కోట్ల రూపాయల బడ్జెట్ నిధులు మంజూరు చేయాలని మాట్లాడుతూ జయంతీ రోజు సెలవు దినంతో పాటు ప్రతీ ఇంటికీ లంబాడీల అద్దాల వేషధారణ అందించటం , జయంతి కీ బడ్జెట్ పెంపు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### పోర్ లైన్ రోడ్డు మంజూరు కొరకు కృషి

*కామేపల్లి. ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :*

ఖమ్మం, ఇల్లందు ప్రధాన రహదారిలో రఘునాథపాలెం మండలం బూడిదంపాడు నుండి లలితాపురం వరకు ఫోర్ లైన్ ఏర్పాటు కొరకు కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారు. అందులో భాగంగా జిలాన్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా ఇన్చార్జీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లను కలిసి విన్నవించారు. అందుకు సంబందించిన అంచనాల నివేదికను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ద్వారా తీసుకొని ఆయా మంత్రులకు అందజేశారు. ప్రభుత్వం ఫోర్ లైన్ రోడ్డును మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించి వారి చిరకాల కోరికను మంత్రులను కలిసి విన్నవించిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫతే మహమ్మద్, టీడీపీ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, కామేపల్లి కొండాయిగూడెం సొసైటీ చైర్మన్‌లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కనకయ్య



*కామేపల్లి. ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామంలో కాంగ్రెస్ నాయకురాలు సంధ్య కుమారుడు పుట్టినరోజు వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పాల్గొని బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహాంరెడ్డి, తాళ్ళగూడెం మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ లకావత్ సునీత, మాజీ వార్డు మెంబర్ నల్లమోతు వెంకట నర్సయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వైభోగంగా రామయ్య నిత్య కళ్యాణ మహోత్సవం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి అత్యంత వైభోగం గా నిత్య కళ్యాణం వైదిక పెద్దలు నిర్వహించారు. ముందుగా కోవెల తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం నిర్వహించారు. అనంతరం యదా విధిగా జరిగే నిత్య పూజాది కార్యక్రమాలు సేవా కాలం నిత్యబలిహరణం నిర్వహించారు అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి యోక్త్ర ధారణ నిర్వహించి నిత్య కళ్యాణం ఘట్టాన్ని శాస్త్రోక్తంగా ఏర్పాటు చేసి కళ్యాణమూర్తులను బేడా మండలంలో ఆసీనులుగా ఉంచి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం చేయించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకొని లడ్డు ప్రసాదాన్ని స్వీకరించారు.

## కుల బహిష్కరణ అనేది అర్థరహితమైన ఆరోపణ

### కేవలం కల్లుగీయని వారికి చెట్లు కేటాయించలేదు

### గౌడ సంఘం ప్రెసిడెంట్ మాచర్ల రామస్వామి

మల్హార్ రావు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో తనను కుల బహిష్కరణ చేశారంటూ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని గౌడ సంఘం ప్రెసిడెంట్ మాచర్ల రామస్వామి గౌడ్ అన్నారు. తాడిచర్ల గ్రామంలో రెండు గౌడ సంఘాలు అందుబాటులో ఉన్నాయని అందులో ఒకటైన మాచర్ల పల్లె సంఘంలో కులవృత్తిని నమ్ముకొని కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్క సభ్యుడికి తాడి చెట్లు కేటాయించడం జరిగిందని అందులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా పాళ్ళు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘంలోని అందరి సభ్యుల అభిప్రాయం మేరకు కేవలం తాళ్లు ఎక్కని వారికి మాత్రమే తాడిచెట్లు కేటాయించలేదని ఆయన తెలిపారు. చెట్లు ఎక్కనివారికి తాడిచెట్ల కేటాయింపు చేస్తే కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఇతర సభ్యులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇట్టి నిర్ణయంతో ఏ సభ్యునికి ఎలాంటి నష్టం జరగలేదని, తాడి చెట్టు ఎక్కి ఉపాధి పొందే సంఘంలోని ప్రతి సభ్యుడికి తాడిచెట్లలో పాలు ఇవ్వడం జరుగుతుందని రామస్వామి అన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నుండి గీత కార్మికులకు లభించే పెన్షన్ కోసం ఐడి కార్డు తీసుకొని పెన్షన్ పొందుతున్న సదరు వ్యక్తి కుల బహిష్కరణ చేశారంటూ గౌడ సంఘం సభ్యులపై అర్థరహితమైన ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటిలో పడి వ్యక్తి మృతి

మహాదేవపూర్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలోని ఎర్ర చెరువు వద్ద హసన్ పర్తి గ్రామం హనుమకొండ జిల్లాకు చెందిన మేడం నాగేందర్(46)అనే వ్యక్తి త్రాగిన మైకంలో బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుని భార్య మేడం అనితా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నట్లు మహదేవ్ పూర్ ఎస్ఐ కే .పవన్ కుమార్ తెలిపారు.

# స్వచ్ఛతకు ప్రతిరూపం పసుపు జెండా

### ఐటీసీ గడ్డ టిఎన్టియుసి అడ్డా

### టి ఎన్ టి యు సి విజయం

### తెలంగాణలో తెలుగుదేశానికి దిక్సూచి

### నన్నూరి నర్సిరెడ్డి

### టిఎన్టియుసి విజయం కార్మికులకు అంకితం ఘనంగా విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనం

బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:

స్వచ్ఛతకు ప్రతిరూపం పసుపు రంగుని పసుపు జెండా చేపట్టి కార్మికుల కర్షకులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఆనాడు నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరు నర్సి రెడ్డి అన్నారు. సారపాక ఐటిసి పిఎస్పిడి లో ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో టిఎన్టియుసి మిత్రపక్షాలు విజయం సాధించింది. ఈ సందర్భంగా కార్మికుల కుటుంబాలతో విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనం పాములేరులో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో అధికారం ప్రతిపక్ష యూనియన్లు ఉన్నప్పటికీ టిఎన్టియుసి నాయకత్వాన్ని నమ్మి భారీ మెజార్టీతో గెలిపించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల శ్రేయస్సుకు హరి ప్రసాద్ నాయకత్వం మంచి చేస్తుందని గుర్తించి గెలిపించడం ఆనందంగా ఉందని అన్నారు. టిఎన్టియుసి గెలుపుకి తెలుగుదేశం పార్టీ కి దిక్సూచి అని పార్టీ టీఎన్టీయూసీ యూనియన్ కు రుణపడి ఉంటుందని అన్నారు.



ఐ టి సి లో జరిగిన 14 ఎన్నికలలో 8సార్లు టిఎన్టియుసి విజయం సాధించడం పట్ల టిఎన్టియుసికి ఐటీసీలో కార్మికుల ఆదరణ ఎంత ఉందనేది ఈ విజయం చెబుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే కార్మికుల కుటుంబాలతో విజయోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అన్ని కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి టీఎన్టియూసికి అండగా నిలిచారని తెలిపారు. కార్మిక సంఘం ఏర్పడిన తరువాత స్వర్గీయ నందమూరి తారక రామారావు పేదలు, బీడల కోసం, పల్లె ప్రజల కోసం చికటీ బ్రతుకుల్లో వెలుగు నింపేందుకు అహర్నిశలు శ్రమించి పార్టీ పెట్టారని, పసుపు జెండాలలో స్వచ్ఛతకు ప్రతిరూపం అని, జెండాలో కార్మికుల పదాలను చెక్కి కార్మిక చక్రాని పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు అధికారంలో ఉన్న పార్టీ నాయకులు సాయంత్రం డార్లింగ్ అంటున్నారు, మార్నింగ్ డైవర్షన్ అవుతున్నారని అన్నారు. ఇవాళ ఒక్కరు ఉంటే రెండు పార్టీలు పెడుతున్నారని, ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని పరిస్థితి. బరిలో ఎవరు ఉన్నా ఓ తుటాలా, మేఘంలో మెరుపులా, ఇంద్రుని ధనస్సులా చంద్రబాబు మనస్సులా హరిప్రసాద్ దుసుకు వచ్చారన్నారు. ప్రతి రోజు, ప్రతి క్షణం శ్రమిస్తూ, కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం పరితపిస్తూ కార్మికుల యొక్క వ్యక్తిగా, కార్మికుల కుటుంబంలో సభ్యుడిగా ఇంత విజయం సాధించిన హరిప్రసాద్ ను అభినందించారు. ఐటిసి అడ్డా టీఎన్టియూసి అడ్డగా నిలిపారని అన్నారు. అంతకుముందు టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు మాట్లాడుతూ కార్మికులకు డిపెండింగ్ జాబులు అధిక ఇంక్రిమెంట్లు మెడికల్ స్కీములు తెచ్చిన ఘనత టి.ఎన్టీయూసీ అని ఈ విజయం కార్మికులకు అంకితం అని అన్నారు. టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఐటీసీలో టిఎన్టియుసి మిత్రపక్షాలనే కార్మికులు గెలిపించారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ టిఎన్టియుసిని గెలిపించారని గుర్తు చేశారు . కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రమించిన మన పట్ల వారు చూపిన ద్వంద్వ నీతికి కార్మికులు బుద్ధి చెప్పారని అన్నారు. కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని రాబోయే రోజుల్లో కూడా టిఎన్టియుసి మిత్రపక్షాలది విజయమని ఇచ్చిన ప్రతి హామీను నెరవేర్చి రాబోయే రోజుల్లో కూడా టిఎన్టియుసి సునాయాసంగా విజయం సాధిస్తుందని అన్నారు. విజయానికి సహకరించిన మిత్రపక్షాలకు కార్మికులకు కుటుంబాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ్య మాట్లాడుతూ ఐటీసీలో వరుస విజయాలను సొంతం చేసుకున్న ఘనత టి.ఎన్టీయూసీకే దక్కుతుందని అన్నారు. కార్మికుల శ్రేయస్సు టిఎన్టియుసి బాధ్యతగా తీసుకుంటుందని అన్నారు. టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి మాట్లాడుతూ టిఎన్టియుసి మిత్ర పక్షాలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి మిత్రపక్షల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, కార్మికుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం

### చూసి తరించిన భక్త జనం..

### శివ నామ స్మరణతో మార్మోగిన దేవాలయ ప్రాగణం..

### జయ జయ శంకర..హర హర శంకర అంటూ భక్తులు పెద్ద ఎత్తున పూజలు..

### గోదావరి ప్రాణహిత సరస్వతి నదుల త్రివేణి సంగమం..

కాళేశ్వరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం ఘనంగా జరిగింది. 42 సంవత్సరముల తర్వాత మహా కుంభాభిషేక మహాక్రతువుకు ఆదివారం వేదికయింది. గంగా, యమునా, సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరంలోనీ త్రివేణి సంఘమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివారం ఉదయం సరిగ్గా 10:42



సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుండి 9వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు. శత చండీ పారాయణం, సహస్రఘట్టాభి షేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంబాభిషేక మహోత్సవం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు. కాళేశ్వరంలో మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేశారు.



# మాదిగలకు 12 శాతం వాటా ఇవ్వాలి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్

*పరకాల ఫిబ్రవరి 9 (ప్రభాత వార్త )*

ప్రభుత్వం ప్రతిపాదించిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల వాటాలో మాదిగలకు 12 శాతానికి పెంచి మాదిగ జాతికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ కోరారు. ఆదివారం పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ 9 శాతం ఇచ్చిన వాటా మాదిగ జాతికి సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టి రిజర్వేషన్ల పంపిణిలోని లోపాలను సరిదిద్ది మాదిగలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.15లక్షలు ఉన్న మాదిగలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తే, 32 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రావాల్సిందేనని ఆయన చెప్పారు. వర్గీకరణలో మాలలు కుట్రకు పాల్పడ్డారనిఆరోపించారు.రాష్ట్రంలోనూ మాదిగ, మాలలను రెండు గ్రూపులుగా విభజించాలని, ఆమలుకాని పక్షంలో నాలుగు గ్రూపులుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు.ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యి గొంతుల్లు కార్యక్రమం వాయిదా పడిందని,ఆ కార్యక్రమంత్వరలో నిర్వహిస్తామని, తేదీ, స్థలాన్ని తర్వాత ప్రకటిస్తామని శంకర్ చెప్పారు. అనంతరం లక్ష్మి పురం గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా మంగళపల్లి రమేష్, ఉపాధ్యక్షునిగా మంగళపల్లి తిరుపతి చిలువేరు అనిల్,ప్రధాన కార్యదర్శిగా చిలువేరు తిరుపతి, కార్యదర్శిగా మంగళపల్లి రమేష్,చిలువేరు కుమారస్వామి,ప్రచార కార్యదర్శిగా మంగళపల్లి గని, కోశాధికారిగా మంగళపల్లి రాజు,గౌరవ సలహాదారులుగా చిలువేరు మల్లయ్య,చిలువేరు శంకర్, మంగళపల్లి కుమారస్వామి, రేణికుంట్ల సుభాష్, మంగళపల్లి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రేణికుంట్ల సిద్దు, మంగళపల్లి సాంబయ్య, మంగళపల్లి రాజు, బుచ్చయ్య, మంగళపల్లి సాయి,కొండలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి రాజయ్య,సాంబయ్య, మంగళపల్లి బుచ్చయ్య, చిలువేరు నరేష్, మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి మహేష్, చిలువేరు తిరుపతి, మంగళపల్లి శివ, జాపత్రి రాజయ్య, మంగళపల్లి సతీష్, మహిళలు, విద్యార్థులు అనుబంధ సంఘ నాయకులు డప్పు కళాకారులు పాల్గొన్నారు.



# అడిగేవారు ఎవరు..?

## పరకాలలో దర్జాగా అక్రమ నిర్మాణాలు

## రాత్రికిరాత్రి వెలుస్తున్న దుకాణాలు

## మొద్దునిద్రలో టౌన్ ప్లానింగ్ అధికారులు

*(పరకాల ప్రభాత వార్త )*

పరకాల మున్సిపాలిటీలో ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల జోరు సాగుతోంది. అనుమతి లేకుండా పెద్ద ఎత్తున నిర్మాణ పనులు సాగుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన రోడ్ల పక్కన ఖాళీగా ఉండే స్థలాలలో వాణిజ్య దుకాణాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. రాత్రిపగలు తేడా లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం మొద్దునిద్రలో ఉండడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ప్రస్తుతం పరకాల పట్టణ పరిధిలోని బస్టాండ్ కూడలిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య దుకాణాల నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాంతంలో వాణిజ్య దుకాణాలకు భారీగా డిమాండ్ ఉండడంతో వాటి నిర్మాణానికి అక్రమార్కులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇటీవల ఈ కూడలిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య దుకాణాలు వెలిశాయి.ప్రధాన కూడలిలో వాణిజ్య దుకాణాల కొరకు విపరీతమైన డిమాండ్ నెలకొంది. పరకాలలోని బస్టాండ్ చౌరస్తా లో వాణిజ్య దుకాణాలకు అడ్వాన్స్ లు, వేల రూపాయల అద్దెలను చెల్లించడానికి వ్యాపారులు సిద్ధంగా ఉన్నారు. ఖాళీగా ఉన్న ప్రదేశంలో తాజాగా పదుల సంఖ్యలో తాత్కాలిక దుకాణాలు పుట్టుకొచ్చాయి. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే తాత్కాలిక వాణిజ్య దుకాణాలు వెలిశాయి . ఈ దుకాణాల నిర్మాణంకు మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదు. స్థానిక రాజకీయ నేతల అండతో వాణిజ్య దుకాణాల నిర్మాణంను పూర్తి చేశారు. పట్టణ నడిబొడ్డున భారీ సంఖ్యలో వాణిజ్య నిర్మాణ పనులు అనుమతి లేకుండా సాగుతున్నా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం అటువైపు చూడకపోవడం గమనార్హం. అనుమతి లేకుండా దుకాణాల ను అడ్డుకునే వారు ఎవరైనా ఉన్నారా.. అనే చర్చ నడుస్తోంది.



# తాత్కాలికంగా వాయిదాపడిన ప్రజావాణి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అలాగే మండల తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం, దీనితో పాటు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంబంధిత అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణ పైన ముందస్తుగా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామన్నారు.



# కేంద్రప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలకేంద్రంలో ఉపాధి కూలీలకు లింకుపెట్టడం సరైంది కాదని, కేంద్రప్రభుత్వం రైతు రుణమాఫీ చేయాలని, పెరిగిన పెట్రోల్, డీజిల్ తగ్గించాలని నిరసన తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తాడెంరాములు, ఇంజ ఎల్లయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాబడ్జెట్ కాకుండా ప్రజలను ముంచే బడ్జెట్‌గా ఉందని, అన్నిరంగాల ప్రజలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు సోమవారం ఇందిరా పార్కు దగ్గర నిర్వహించే ధర్నాను అన్నివర్గాల ప్రజలు జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గంగరబోయిన సమ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మణెమ్మ, కలమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల కురుమసంఘం ఏకగ్రీవం

*దేవరుప్పుల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధానకార్యదర్శి మల్లేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు అధ్యక్షుడు సేవెల్లి మధు, జనగామపట్టణ కురుమ సంఘం కోశాధికారి నోముల మహేష్, లింగాల గణపురం మండలఅధ్యక్షులు యూత్ దయ్యాల గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం దేవరుపుల మండల నూతన కురుమసంఘంను ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షులుగా తాటిపల్లి మహేష్ మండల కురుమ అధ్యక్షుడుగా మొటికె ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి కర్రె మల్లేష్, కోశాధికారి మరాటి కొండయ్య, ఉపాధ్యక్షులుగా మంగ వీరస్వామి, వాసర్ల ఐలయ్య, జోగు మహేష్, ప్రచార కార్యదర్శిగా దూడల రఘు, సంయుక్త కార్యదర్శిలుగా కర్రెశ్రీనివాస్, దేవర శ్రీను, భూమండ్ల శ్రీకాంత్, మండల కార్యవర్గ సభ్యులుగా పాశం శ్రీశైలం, కర్రెగట్టయ్య, మొటికె సతీష్, నాగులపల్లి వీరాంజనేయులు, మాజీ ఎంపీటీసీ దేవరఅనిల్, వాసర్ల ఉమేష్, జూకంటి కార్తిక్, వాసర్ల ప్రశాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషిచేయాలి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :*

డీసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి సూచనలతో గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో పడమటి కేశవాపూర్ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదురుకోవడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామశాఖ అధ్యక్షులు సంతోష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు జంగిటివిద్యానాద్, మాజీ సర్పంచ్ గిద్దల రమేష్, సీనియర్ నాయకులు బంధువుల శ్రీనివాస్ గౌడ్, అబ్బాస్, ప్రధాన కార్యదర్శి నరసింహయాదవ్, ఉపాధ్యక్షులు సుందు రవి, ఎర్రోళ్ల శివ, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు కాగిత గణేష్, నాయకులు జంగిటి రమేష్, కొమ్ము శ్రీధర్, బైనా ఆంజనేయులు, వడాల మధు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, కాగిత వినయ్, బండారి భాస్కర్, ఆరుకొండ విజయ్‌కాంత్, ఆరుగొండ సాయిరాంతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కరాటే విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త*

పట్టణంలోని మార్షల్ ఆర్ట్ శాటోకాన్ కరాటే పోటీలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మస్థర్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ఉల్లాసం వస్తుందని మార్షల్ ఆర్ట్ ఒక క్రీడా వంటిదని తమ నుండి మరొకరు నేర్చుకొనే విధంగా కృషి చేయాలని అన్నారు. విజేతలు ఉన్నత స్థాయి పోటీలలో పాల్గొనాలని రన్నరప్స్‌గా ఉన్న వాల్లు మెరుగైన శిక్షణ పొందాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేర్ మాస్టర్ రచ్చ శ్రీనివాస్, ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.



# అలంకారంగా రెక్కల రామక్క దేవుడు జాతర

ఆళ్లపల్లి ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని మర్కోడు పంచాయతీలో పెద్దూరు గ్రామంలో కొమరం వారి విలవేలుపు అయినా శ్రీ రెక్కల రామక్క దేవుడు జాతర అంగరంగ వైభవంగా రంగు రంగులతో అలంకారప్రాయంతో ఇప్పటికే తీర్చిదిద్దడంతో ఆ దేవుడు సన్నిధానం అలంకారంగా మారింది ఆదివారం కొమరం రాంబాబు ఆధ్వర్యంలో రెక్కల రామక్క దేవుడిపై పాడినటువంటి పాటల సీడీలను మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, వెంకన్న చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ రెక్కల రామక్క జాతరకు వాహనం ఏర్పాటు చేసి రెక్కల రామక్క దేవుడు పాటలను ఏర్పాటు చేసుకుంటూ ప్రతి ఊరు



ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రతి రెండు ఏళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర భారీ ఖర్చుతో ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టారు. ఈనెల 18 నుండి జరిగే రెక్కల రామక్క జాతర భారీ ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు



కలగకుండా రెక్కల రామక్క ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే విధంగా ఏర్పాటు చేశామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారన్నారు

## కిన్నెర రమేషన కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



కామేపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో ఆదివారం నిర్వహించిన మాజీ ఉపసర్పంచ్ కిన్నెర రమేష్ భార్య మంగమ్మ దశదిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు, పగడారావు రామూర్తి, మాజీ సర్పంచ్ కేలోత్ భాస్కర్ నాయక్, కిన్నెర రమేష్‌లు హాజరై మంగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## కేటీఆర్ సమావేశంలో పాల్గొన్న కామేపల్లి మండల బీసీ నాయకులు



కామేపల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో నిర్వహించిన కులగణన సర్వేలో బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ కామేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కాత్రాల రాంబాబు, మండల నాయకులు ముత్యం ఆరోపించారు. రాష్ట్ర రాజధానిలోని తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆదివారం వారు పాల్గొన్నారు. సమావేశ అనంతరం కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



తదితరులను వారు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2014లో గత ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులు తడకలుగా ఉందన్నారు. బీసీల జనాభాను తగ్గించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రీ సర్వే నిర్వహించి సరైన లెక్కలు వెల్లడించాలని కోరారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందడుగు

### మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడా లేని విధంగా అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కులగణనను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి తీర్మానించిందని కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి



ఎస్సీ వర్గీకరణ బిల్లు చేయకుండా బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాలకు తెర తీస్తూ ఎంతో సాహసోపేతంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు రేవంత్‌రెడ్డి ప్రజాపాలన క్యాబినెట్‌కు గోపిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఎస్సీ, బీసీ శ్రేణులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందడుగు వేస్తుందన్నారు.

## తీన్మార్ మల్లన్న ఏకపక్ష దోరణి తగదు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గ నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి

కామేపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుసరిస్తున్న వైఖరిని కామేపల్లి మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య తీవ్రంగా నిరసించారు. అధికార పార్టీలో ఉండి పార్టీ శ్రేణుల ఓట్లతో గెలుపొంది ఎమ్మెల్సీగా ఎన్నికై ఇటు పార్టీకి... అటు పార్టీలో ఉన్న పెద్దలకి అవమానకరంగా వ్యాఖ్యాలు చేయటం తగదని అన్నారు. ఇప్పటికైనా అనాలోచిత ధోరణితో చేసిన వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని కోరారు. పార్టీ అధిష్టాన వర్గ నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని కోరారు. ఓ వర్గం వారిపై ఉద్దేశ్యపూర్వకంగా తీన్మార్ మల్లన్న వ్యాఖ్యాలు చేయడం అమానుషమని ఆయన అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాంపల్లి, 9ఫిబ్రవరి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2011-12 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా, షీల్డ్‌లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్, పచ్చిపాల నర్సింహ్మా, రవి, గాదపాక సైదులు, ఒంటెద్దు వెంకట్‌రెడ్డి, కర్నె యాదయ్య, తిరుమణి మోహన్, ఏకుల రమేష్, విద్యార్థులు వెంకట్‌రెడ్డి, రవి, శ్రీను, లక్ష్మిప్రసన్న, వసంత, అఫ్రీన్, వైష్ణవి, కృష్ణ, లక్ష్మణ్, ధనమ్మ, తదితరులు ఉన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## దఢ పుట్టిస్తున్న దొంగలు...

### - వరుస చోరీలకు భయాందోళనలో ప్రజలు



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో దొంగలు దఢ పుట్టిస్తున్నారు. రోజుకొక ఏరియాలో చోరీలు జరుగుతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేయడంతో పాటు ఉద్యోగులు ఉండే కాలనీల్లో గస్తీలు కాసి మరీ అదును చూసి దోచుకెళ్తున్నట్లు తెలుస్తోంది. ధనవంతుల ఇళ్లనే టార్గెట్ చేసి ఫస్ట్ రెక్కి చేసి ఆ తర్వాత రాత్రి పూట దొంగతనం చేయడం పరిపాటిగా మారింది. ప్లాన్ ఎక్కడా మిస్ కాకుండా చాకచక్యంగా చోరీలకు పాల్పడుతున్నారు. వీటిని చూసిన వీరంతా విస్తు చెందేలా చోరీలకు పాల్పడుతున్నారు. పక్కింటో ఏం జరుగుతుందో కూడా శబ్దం రాకుండా గుట్టుచప్పుడు కాకుండా చోరీలు చేసుకొని వెళ్లిపోతున్నారు. గత 15 రోజులు నుంచి వరుస చోరీలతో ప్రజల్లో కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. పలు చోట్ల దొంగలు ఇళ్లల్లోకి ప్రవేశించిన తీరు సీసీ పుటేజీలలో చూస్తే వణుకు పుడుతోంది. గత 15 రోజుల క్రితం నవభారత్ కాలనీలో దాదాపు 10 ఇళ్లల్లో ఒక్కసారి చోరీకి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. గత రాత్రి కాంట్రాక్టర్స్ కాలనీలో కారులో ప్రవేశించిన దొంగలు నాలుగు ఇల్లల్లో చోరీకి ప్రయత్నించగా ఆ దృశ్యాలు సీసీ కెమేరాలో రికార్డు అయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా దొంగలు హల్‌చల్ చేయడంతో స్థానికులు హడలిపోతున్నారు. పోలీసులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసి దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 9 - ప్రభాతవార్త:




ఆదివారం నాడు పాల్వంచలో జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పాల్గొని అభినందించారు. పాల్వంచ పట్టణ వ్యాపారస్తులు కళ్యాణం లక్ష్మిపతి అమ్మవారి పూజ సందర్భంగా కొత్వాల పాల్గొని, పూజల్లో పాల్గొన్నారు. లక్ష్మిదేవిపల్లి మండలం రేగళ్ల రైతు నాయకులు కోళ్ళ రాంబాబు మనుమరాలు ఓణీల అలంకరణ, మనుమడు పంచల అలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవులు ఆశీర్వదించారు. కేటీపీఎస్ ఉద్యోగి దొనకొండ రామకృష్ణ నూతనంగా నిర్మించిన గృహానికి గృహప్రవేశం సందర్భంగా కొత్వాల పాల్గొని, అభినందించారు. రాహుల్ గాంధీ నగర్ నివాసి, లెక్చరర్ గజ్జి శ్రీనివాసరావు నూతన గృహప్రవేశంలో కొత్వాల పాల్గొని, అభినందించారు. పాల్వంచ మండలం కారెగట్టు నివాసి రమేష్ కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో కొత్వాల పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. రవాణాశాఖ ఉద్యోగి నంది శివయ్య కుమార్తె వివాహ వేడుకల్లో కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. పాండురంగాపురం నివాసి పూసల విశ్వనాథం కుమారుని వివాహం సందర్భంగా కొత్వాల పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం రంగులకు దాత వితరణ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం అభివృద్ధికి దాతలు



ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ వల్లె సుజాత సారంగం దంపతుల కుమారుడు వల్లె రాకేష్ గుడికి రంగులు వేయించేందుకు 10వేల రూపాయలు ఆలయ పూజారి శివకృష్ణమాచార్యులకు అందించారు. ఇలానే దాతలు మరికొంత మంది ముందుకు వచ్చి సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అనిల్ తదితరులు ఉన్నారు.

## చెన్నారావుపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో చదివిన నాటి విద్యార్థులంతా ఒక వేదికపై కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే చదువు నేర్పిన గురువులు అయినటువంటి రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు జనార్దన్, శౌరి, అనంతీనా, సత్యనారాయణ, వేమ ఉపాధ్యాయురాలు హేమలతలను ఆత్మీయంగా పలకరించి వారికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు రాంప్రసాద్, నదీమ్, రఫీ, కల్పన, స్రవంతి, రమేష్, అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోయిన ఎడ్లను యజమానికి అప్పగింత

నల్లబెల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

పోయిన ఎడ్లను తిరిగి ఆ యజమానికి అప్పచెప్పిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. నల్లబెల్లి గ్రామ శివారులో పిండి రవికి చెందిన 120000 విలువ చేసే ఒక జత ఎద్దులను తన ఇంటి వద్ద కట్టేయగా ఎవరో గుర్తు గెలియని దొంగలు ఎత్తుకెళ్లారని 100కు కాల్ చేయగా వెంటనే నైట్ బ్లూకోర్ట్ డ్యూటీలో ఉన్న వినయ్ హెచ్జీ అశోక్, పీసీ వేణు, పీసీ రాకేష్లు ఎస్ఐ గోవర్ధన్ ఆదేశాల ప్రకారం రెండు టీములుగా ఏర్పడి చుట్టు పక్కల గ్రామాలలో వెతకగా కొండాయిల్‌పల్లి గ్రామంలో రెండు ఎడ్లు కనపడగా అవి ఇంటి నుండి తాళ్లు తెంపుకొని వెళ్లినవిగా గుర్తించి యజమాని రవికి అప్పగించారు, రైతులు తమ పశువులను జాగ్రత్తగా కట్టివేసుకోవాలన్నారు.



## నాచినపల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

1998-99వ సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల వేడుకలను ఆదివారం దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన పూర్వ విద్యార్థులు పాఠశాలలో



సమావేశమై నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి గురువుల పట్ల వారికున్న భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గురువులు నాడు నేర్పిన క్రమశిక్షణతో కూడిన విద్యతో వారి వారి రంగాలలో ఉన్నత శిఖాలలో స్థిరపడ్డ విధానాన్ని భవిష్యత్తు తరాలు తెలుసుకునే విధంగా వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం జ్ఞాపికలను గుర్తుగా గురువుల చేతుల మీదుగా అందుకున్నారు. చిన్నపిల్లల వలె ఆడి పాడి సంబరాలు జరుపుకున్నారు. పాతిక సంవత్సరాలకు అందరు ఒక్కచోట కలుసుకొని వారి చిన్న నాటి చిలిపి పనులను పాఠశాల ఆవరణంలో గుర్తు చేసుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రమేష్ బాబు, సారంగపాణి, సదానందం, వెంకటరెడ్డి, విజయ్‌కుమార్, దేవకర్ణ, శ్రీదేవి, సుమతి, సంధ్యారాణి, 1999 విద్యా కమిటీ చైర్మన్ జనార్దన్, 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, రవీందర్, కొమ్మెర రాజు, బండారి శివ, పెండం రాజేందర్, ముల్క రమేష్‌లు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి


చెన్నారావుపేట, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో చేపట్టిన కంఠమహేశ్వరస్వామి వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. స్థానిక లింగగిరి, అమీనాబాద్ గీతపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వరస్వామి-పురమాంబ దేవి ద్వితీయ కళ్యాణ వేడుకలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం గౌడ కులస్తులు ఇంటింట జలబెందెలతో ఆలయం వద్దకు తరలివచ్చారు. గుడివద్ద గణపతి పూజ, హోమం, కళశ ప్రతిష్ఠ చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కంఠమహేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిభావాన్ని పెంచుకోవాలన్నారు. ఆలయాల అభివృద్ధికి, గీతకార్మికుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ వేడుకలకు గౌడ కులస్తుల కుటుంబాలు, బంధువులు తరలిరావడంతో లింగగిరి క్రాస్‌రోడ్డు ప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల కుల పెద్దలు, పులి రమేష్, అంబాల శ్రీనుతో పాటు బూడిద వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల చిన్న వెంకన్న, సోమయ్య, చిన్న బాలరాజు, సప్పిడి సాగర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, పాల్గొన్నారు.





## గబ్బిలాలమడుగు మినీ జాతరకు ఏర్పాట్లు



గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని ఏపూరు శివారులోని గబ్బిలాలమడుగు శ్రీసమ్మక్క, సారాలమ్మ మినీజాతరకు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఏపూరు శివారులోని పాకాల వాగు ఒడ్డున గత కొన్నేళ్లుగా గబ్బిలాలమడుగు జాతర కొనసాగుతున్నది. పెద్ద మేడారం జాతరకు అనుగుణంగా ఇక్కడ కూడా రెండేళ్లకొకసారి ప్రధాన జాతర, ప్రతి యేటా మినీ జాతర నిర్వహిస్తుంటారు. కాగా ఈసారి కూడా ఈనెల 12 నుండి 14 వరకు మినీ జాతర నిర్వహణకు జాతర కమిటీ, పూజారుల కమిటీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేసారు. వనదేవతల గద్దెలకు రంగులు వేసి అందంగా అలంకరించారు. జాతరలో భాగంగా 12న పసుపు కుంకుమల మార్పిడి, 13న గుడిమెలుగుడు వేడుక, 14న వనదేవతల సర్వదర్శనం, మొక్కుల చెల్లింపు, బోనాల సమర్పణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు జాతరకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## మాజీ ఎంపిటిసి సభ్యుడు మృతి



గూడూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలంలోని తీగలవేణి మాజీ ఎంపిటిసి సభ్యుడు ధారావత్ కీర్యానాయక్ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. తీగలవేణి మండల ప్రాదేశిక నియోజకవర్గ స్థానం నుండి 2013 నుండి 2018 వరకు ఆయన ఎంపిటిసి సభ్యుడిగా కొనసాగారు. కాగా ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు వేరువేరుగా కీర్యానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## శివాలయం అభివృద్ధికి 70వేల విరాళం

నర్మెట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలో అతిపురాతన శివాలయం శిథిలావస్థకు చేరుకోగా గంగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భక్తులతో కలిసి పునః నిర్మాణ పనులు చేపట్టారు. కాగా, ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళాలు అందజేశారు. గౌడ సంఘం రూ.20వేల16, భైరోజు భద్రమ్మ కీర్తిశేషులు జగన్నాథం దంపతులు రూ.15వేల16, నక్కలరాజు రస్విత రూ.5 016, చింతల కావ్య రవీందర్‌రెడ్డి రూ.5016, నన్నారపు వీణ సుధాకర్ రూ.5016, నిర్మల రత్నాకర్ రూ.5016. నవత భద్రయ్య రూ.5016, పండుగ పల్లవి మోహన్ రూ.5016, పద్మ కీర్తిశేషులు నరసింహారెడ్డి రూ.5016 లను ఆలయ చైర్మన్ గంగం నరసింహారెడ్డికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగిటిఅంజయ్య, ప్రజ్ఞాపురం శ్రీధర్, కల్లూరి గణేష్, గోరంతల సంపత్, కొండ బాలయ్య పాల్గొన్నారు.

## పెంబర్తి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నిక ఏకగ్రీవం

జనగామ రూరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

జనగామ మండలం పెంబర్తి గ్రామ కాంగ్రెస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంబాల రఘునాథ్, ఎంబరి హన్మంత్‌రావు, ఆత్మకూరుస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు జిల్లాపార్టీ నాయకుడు గోదల వంశీధర్‌రెడ్డి తెలిపారు.

## జామాయిల్ ట్రాక్టర్ పట్టివేత...



జూలూరుపాడు, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
గంగుల నాచారం అటవీ ప్రాంతంలోని జామాయిల్ ను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. సూరారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా జామాయిల్ తరలిస్తున్నట్లు సమాచారం మేరకు సిబ్బంది వెళ్లి ట్రాక్టర్‌ను పట్టుకొని స్థానిక అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాదరావు తెలిపారు. జామాయిల్ తరలించే విషయంపై విచారణ చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడు కాసాని

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):



ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడు కాసాని ఐలయ్య అని, పేదల ఇళ్ల స్థలాల పోరాటాలకు మార్గదర్శి కాసాని కాసాని స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్ పోరాటాలు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది... ముందుగా కాసాని చిత్రపటానికి పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎంఎస్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ... కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు, శత్రువుల నుండి భౌతిక దాడులు సైతం ఎదుర్కొన్నాడని అన్నారు. తన యావత్ జీవితాన్ని పార్టీకి ప్రజలకి అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు. ఇళ్ల స్థలాల పోరాట్లో జైలుకు వెళ్లి పేదలకు భూమి పంచేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించడాని అన్నారు. ప్రస్తుతం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ప్రముఖ న్యాయ వాదులు పుల్లయ్య నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు తొగరి రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి వీరన్న ఎస్ లక్ష్మి నందిపాటి రమేష్ సీనియర్ నాయకులు ఎంవీ అప్పారావు కే హెచ్ ప్రసాద్ కే సమ్మయ్య రాజారావు విజయగిరి శ్రీనివాస్ అభిమన్యు నాగకృష్ణ సూరం ఐలయ్య జునుమాల నగేష్ ప్రమోద్ ఇందిరా ఎన్ ఎస్ రాజు ఏం ఎస్ ప్రకాష్ నరసింహారావు వాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలి: కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
ఫిబ్రవరి 10 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## గొంగడి త్రిషకు సన్మానం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
భద్రాద్రి జిల్లా పేరును చరిత్ర లో నిలిపిన గొంగడి త్రిషను కొత్తగూడెం గాంధేయవాదం చారిటబుల్ కన్వీనర్ చింతల చెర్వు గిర్యం సన్మానించారు. కొత్తగూడెంలో పలు సేవా కార్యక్రమాలు చేసే ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితుల తో వెళ్లి సికింద్రాబాద్ త్రిష నివాసానికి వెళ్లి సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఆయన ఆమె కీర్తిని, క్రికెట్‌లో చూపిన ప్రతిభ ను అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కొనియాడారు.

## పరీక్షలు అంటే ఆందోళన వద్దు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆదివారం కొత్తగూడెంలోని అంబేద్కర్ భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల కు ప్రశాంతంగా చదువుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా సిద్ధపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న 40 రోజుల సమయం మంచి సమయమని సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నపత్రాలు విశ్లేషించుకోవాలని, పాఠ్యాంశాలు మరొకసారి పునఃశ్చరణ చేసుకోవాలని, అయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిని ఇ. ఇందిర, విషయ నిపుణులు మీరా హుస్సేన్, బిఎస్ఎన్ రెడ్డి, మోహన్ రావు, సైదులు, సైకాలజీ నిపుణులు వెంకటేశ్వర బాబు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## సబ్బతి మంగయమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని

జూలూరుపాడు, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):



వెంగనపాలెం గ్రామానికి చెందిన సబ్బతి మంగాయమ్మ దశదిన కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మంగయమ్మ కుమారులైన పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ సబ్బతి విష్ణుమూర్తి సీనియర్ పాత్రికేయుడు సబ్బతి శివ మూర్తి లను పరామర్శించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ కంచర్ల సూర్యప్రకాష్ ఎల్లంకి మధు సిరిపురపు వెంకటేశ్వర్లు రామిశెట్టి రాంబాబు తోట రామాంజనేయులు బానోతు ధర్మ ఏదిలాపురం గోపాలరావు ఎదుటి రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## హోలీవుడ్ ఆలోచన అభినందనీయం

### - జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం పట్టణంలో మొట్టమొదటి సారి హోలీవుడ్ కార్యక్రమ ఆలోచన చేయడం అభినందనీయమని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎం.కే.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీన పట్టణంలోని ప్రగతి మైదానంలో జరగనున్న హోలీవుడ్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... సంస్కృతి, సాంప్రదాయాలకు మేళవింపే హోలీ పండుగ అని, దేశంలో విభిన్న మతాల, విభిన్న కులాల సాంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో ఉన్నాయని, మన పాత సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. నేటి సాంకేతిక యుగంలో మెట్రో నగరాల్లో మాత్రమే నిర్వహించే కార్యక్రమం మొట్టమొదటి సారి కొత్తగూడెం పట్టణంలో సాంప్రదాయ రంగులతో, డిజే సౌండ్ తో, రైన్ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలు ఆనందడోలికల్లో మునిగి తేలడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో గొగ్గిళ్ళ గణేష్, అభి, బన్ను, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో వందశాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

### - ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుల డిమాండ్



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 9 - (ప్రభాతవార్త):
ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వంద శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ రాజేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 11వ తేదీన సెక్రెటేరియట్‌లో ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన లంబాడీ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు గతంలో మంజూరు చేసిన నిధులు సరిపోనందున ఈ ఏడాది నిర్వహించబోయే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 10 కోట్ల మంజూరు చేయాలని, సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, సాయి నాయక్, నాగ, హాతీరాం, ఆదివాసీ నాయకులు పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**తల్లి లాంటి పార్టీని గెలిపించేందుకు సైనికుల్లా పనిచేద్దాం**

**రాష్ట్రంలో సంక్షేమ పాలనను స్థాపించాం**

**ప్రతి పంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**

**సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల పిలుపు**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సైనికుల మాదిరిగా పనిచేసి సత్తా చాటాలని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం లోని తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుండె ధైర్యంతో దేశంలోనే ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ,సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. ఖమ్మం అరాచక పాలన నుంచి శాంతియుత పాలనలోకి వచ్చిందన్నారు. ప్రతి సంవత్సరం మున్నేరు వరదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నందున రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామన్నారు. ఈ నిర్మాణంతో మున్నేరు పరివాహక ఖమ్మం పట్టణ ప్రాంతం శాశ్వతంగా వరద ముప్పు నుంచి బయట పడుతుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు , అమలు చేస్తున్న గ్యారంటీలను ప్రజల్లో ముమ్మరంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ లోను కాంగ్రెస్ జెండా ఎగరాలని , అందరూ కలిసికట్టుగా తల్లి లాంటి పార్టీని గెలిపించుకునేందుకు గట్టిగా పని చేయాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలోనూ కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఆయన అన్నారు. బిసి కులగణన ద్వారా జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు గతం కంటే ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కేటాయించే అవకాశం ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి కోసం ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు . మాట ఇచ్చిన ప్రకారం గ్యారెంటీలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలో నాయకులు ,కార్యకర్తలు కాంగ్రెస్ విజయం కోసం గట్టి సంకల్పంతో పని చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీ కష్టపడి పని చేసే కార్యకర్తలకు కచ్చితంగా ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రత్యేకంగా వేసిన కమిటీలు పార్టీ నిర్ణయం మేరకు క్రమశిక్షణతో పని చేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రతి నాయకుడు, కార్యకర్త అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని తుమ్మల పిలుపునిచ్చారు. ప్రజామోదం పొందిన నాయకులనే ప్రజలు గెలిపించుకుంటారని, ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులకు ఓటమి ఉండదని తుమ్మల అన్నారు. ఎవరైనా పార్టీలో పని చేస్తూనే సొంత పార్టీకే నష్టం చేసే విధంగా క్రమశిక్షణ తప్పితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కార్పొరేటర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రకృతిలో పరవశించనిద్దాం







**హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవిమారుత్**

**విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి**

**డాక్టర్ సునీల్ కుమార్**

**అట్టహాసంగా హార్వెస్ట్ ప్రైమరీ వార్షికోత్సవం**

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

హార్వెస్ట్ ప్రైమరీ పాఠశాలలో 23వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైద్యులు డాక్టర్ జంగాల సునీల్ కుమార్ , క్వెస్ట్ ఎడ్యుకేషనల్ చైర్మన్ డాక్టర్ వై. నాగమణి, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి ప్రైమరి హెచ్.ఎం. కె. మానస విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ జంగాల సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పోటీతత్వం బాగా పెరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యావిధానంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థినీ, విద్యార్థులు అంతర్జాల వినియోగంపై అవగాహనను కలిగి ఉండాలని సూచించారు . ప్రతిబ లో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. "హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ బాల్యం ఎంతో విలువైనదని, ఎటువంటి భేషజాలు లేనటువంటి బాల్యానికి, రేపటి తరానికి కావలసిన అమూల్యమైన విజ్ఞానాన్ని, ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, బాల్యానికి భరోసాను అందించమే హార్వెస్ట్ విద్యాసంస్థల అభిమతమని అన్నారు. శ్రమకి, పరిశోధనకి, సృజనాత్మకతకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. హార్వెస్ట్ సహవాసంలో పిల్లల శారీరక, మానసిక వికాసానికి ప్రతీరోజు నృత్యం, సంగీతం, యోగా, క్రాఫ్ట్స్ మొదలైన సృజనాత్మక అంశాలలో శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. సూత్రాలను వల్లెవేయడం కాక, అన్వయించటాన్ని నేర్పాలని ఉపాధ్యాయులను కోరారు.అనంతరం ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నాయని, తమ విద్యార్థులు ప్రస్తుత పోటీ పరీక్షలలో ప్రపంచస్థాయిలో పోటీ పడుతున్నారని, దేశంలో ప్రపంచంలోని పలు ఉన్నత విశ్వ విద్యాలయాలలో విద్యనభ్యసించడం గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలోక్వెస్ట్ ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. నాగమణి ప్రైమరీ హెడ్ మిస్ట్రెస్ కె. మానస, విద్యార్థుల తల్లిదండ్రులు, హార్వెస్ట్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## కుల గణన కాదు.. కుట్రల గణన

**ప్రభుత్వం విడుదల చేసిన సర్వే తప్పులు తడకగా ఉన్నది**

**ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు**

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎలాగైతే ప్రజలకు మోసం చేసిందో, సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ అలానే మోసం చేసిందనీ ప్రజలను నమ్మించి గొంతు కోసిందని అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని ఈ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుడు మాట దేవుడెరుగు పూర్తిగా అన్యాయం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని టీడీపీ పార్లమెంట్ అడక్ కమీ టీ సభ్యులు కేతినేని హరీష్ తెలిపారు, గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా ముస్లిం బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంలో మరో వైఫల్యం కూడా స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది. కాబట్టి భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రవేశపెట్టిన కుల నివేదికతో బండారం బయటపడిందనీ టిడిపి శ్రేణులు మండిపడ్డాయి,ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీ లను మోసగించటం కాదా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని, ఏపీలో మా ప్రభుత్వం మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారని వారిని చూసి నేర్చుకోవాలని మేము ఈ వేధికగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. రిజర్వేషన్ ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు, లేని పక్షంలో వెనుకబడిన వర్గాలను కలుపుకోని తెలుగుదేశంపార్టీ వారికి రావలసిన రిజర్వేషన్ కోటా వచ్చేవరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు, ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వేంకటేశ్వర రావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా ధంసలాపురం బ్రిడ్జి

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 9 ప్రభాత వార్త**

ఖమ్మం శివారులోని దమసలాపురం బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇటీవల కాలంలో తరుసు ఈ రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉన్నాయి. బ్రిడ్జి చిన్నగా ఉండటం వల్ల ఎదురుగా వస్తున్న వ్యక్తులు మార్జిన్ క్రాస్ చేసి రావడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ వారంలోనే ఇక్కడ నాలుగు నుండి ఐదు వరకు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులకు స్థానికులు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ బ్రిడ్జి పైన సుమారు ఒక అయిదారు స్పీడ్ మేకర్లను ఏర్పాటు చేసినట్లయితే వాహనదారుల వేగాన్ని నిరోధించిన వాళ్ళు అవుతారు. తద్వార ప్రమాదాలు నివారించే అవకాశం ఉంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.




# కాకతీయ విద్యాట్రస్ట్ నిరుపేద విద్యార్థులకు ఉచితవిద్య

**- కాకతీయ విద్యా ఫౌండేషన్ సభ్యులు గూడూరు సత్యనారాయణ**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*

కాకతీయ విద్యా ట్రస్ట్ ద్వారా కమ్మ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య, హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు గూడూరు సత్యనారాయణ తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరులో కమ్మ మహాజన సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమ్యూనిటీ ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేద



కమ్మ విద్యార్థులకు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ఎవరైనా తల్లిదండ్రులను కోల్పోయిన పేద విద్యార్థులు ఉంటే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చునన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎంతమంది పేద విద్యార్థులు ఉన్నారో గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులకు ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కమ్మ మహాజన సంఘం గౌరవ అధ్యక్షులు దండా రాధాకృష్ణ, వీరవనేని చెన్నకేశవులు, అధ్యక్షులు ఉప్పలపాటి వెంకటరాంబాబు, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, కమిటీసభ్యులు తోటకూరి సతీష్‌కుమార్, ఈరెల్లి అచ్చయ్య, ఉడతానేని రవి, దారవనేని హరికృష్ణ, ముప్పారపు నర్సింహారావు, ఉడతానేని శ్రీను, మల్లంపాటి వెంకటేశ్వర్లు, పుసులూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*



మణుగూరు పట్టణంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ భారీ విజయంసాధించి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు కొత్తా భిక్షపతి, పట్టణ అధ్యక్షులు ఈసాల వెకంటేశ్వర్లు, ఓబీసీ మోర్చా రాష్ట్ర సభ్యులు బోగి చందర్‌రావు, కుంజా రామకృష్ణ, దాట్ల రామకృష్ణంరాజు, కేవీ మధుసూదన్, మీసాల దుర్గారావు, ముత్యాల వెంకటేశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీఎం(పర్సనల్) రమేష్‌ను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను ఆదివారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బ్రాంచి నాయకులు కలిశారు. ఇటీవల ఏరియా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా డీజీఎం(పర్సనల్) రమేష్‌ను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. బ్రాంచి నాయకులు బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, మస్తాన్, వెంకటేష్, మురళీకృష్ణ, రమేష్, సుధాకర్, నాగరాజు, శ్రీనివాస్, రమేష్, కళ్యాణ్‌కుమార్, రేవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న టీయూసీఐ జిల్లా మహాసభ

**- జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*



ఈ నెల 16న కొత్తగూడెంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరులోని టీయూసీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెడుతుందని, కారు చౌకగా కార్మికుల శ్రమను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. ఈ నెల 16న కొత్తగూడెంలో జరిగే జిల్లా మహాసభకు మణుగూరు ఏరియా నుంచి పెద్దఎత్తున కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. మణుగూరు ఏరియా కార్యదర్శి బి.మల్సూర్, అధ్యక్షులు జె.అశోక్, బత్తుల వెంకటేశ్వర్లు, మిట్టపల్లి రాజేందర్, వి.జానయ్య, ఆర్.భిక్షం, జె.యాకయ్య, ఎం.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు అమలుచేయాలి

**- సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*



ఎన్నికల ముందు కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిదేరు గ్రామంలో కామ్రేడ్ కుంజా కృష్ణకుమారి ప్రథమ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అనంతరం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ పాలనలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. తొలుత కామ్రేడ్ కుంజా కృష్ణకుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సామాజిక కార్యకర్త కర్నె రవి, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు గువ్వా రాంబాబు, మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, నర్సింహారావు, నాగమణి, రాజు, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి, ఉత్తమ్, గౌరి, శ్రీను, సాంబయ్య, సత్యవతి, నిర్మల, భీమయ్య, నర్సయ్య, నర్సింహారావు, కుంజా బాబూరావు, కుంజా రాజా తదితరులు పాల్గొన్నారు.

## న్యూడెమక్రసి పార్టీలోకి పలు కుటుంబాలు చేరిక

*గార్ల, ఫిబ్రవరి9 ప్రభాతవార్త:*



మండల పరిధి సత్యనారాయణ పురం పంచాయితీ మాజీ సర్పంచ్ బాదావత్ రాందాస్,తో పాటు పలు కుటుంబాలు న్యూడెమక్రసి పార్టీలోకి చేరారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, జి.సక్రు, పివైల్ రాష్ట్రకార్యదర్శి బోనగిరి మధు, సమక్షంలో పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ రాందాస్,తో పాటు పలు కుటుంబాలకు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు, తదితరులున్నారు.

## ఆదివాసీ యువతకు గిరిజన భవన్ బాధ్యత అప్పగించాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 09 :*



మణుగూరు మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజనభవన్ ఆదివాసీ యువతకు ఉపయోగపడే విధంగా టెండర్లు, సొసైటీ ఏర్పాటుచేసి అప్పగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన ఆదివారం ఆదివాసీ గిరిజన భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఆదివాసీ గిరిజన భవనాన్ని ఆదివాసీలకు పూర్తిస్థాయిలో అప్పగించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐటీడీఏ పర్యవేక్షణలో ఉందన్నారు. ఆదివాసీల కార్యక్రమాలు, సమావేశాలు పెట్టుకునేందుకు భవనం ఉపయోగపడడంలేదని, నిత్యం తాళాలువేసి ఉంటుందన్నారు. మెయిన్‌టెనెన్స్ లేకపోవడంతో భవనం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికైనా భవనం యొక్క బాధ్యతలను ఐటీడీఏ వారు ఆదివాసీ యువతకు అప్పగించి ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ అధ్యక్షులు ఈసం సూరిబాబు, జాయింట్ సెక్రెటరీ పూనెం రమేష్, మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, ప్రధాన కార్యదర్శి మడి నరేష్, కోండ్రు నాగేందర్, వాడ రాంబాబు, కంగాల ప్రవీణ్, గనెబోయిన రాము, నాగరాజు, అశోక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

*నర్సింహులపేట,ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఆవుల వెంకన్న అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుమారులు మహేష్,నరేష్ లను ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,కాంగ్రెస్ నాయకులు పొన్నం శ్రీకాంత్ కడుదుల రామకృష్ణ చల్ల మధు వెన్నం రవీందర్ రెడ్డి చిర్ర సతీష్ గౌడ్, జైపాల్ రెడ్డి కాస యాకయ్య గౌని యాదగిరి జైపాల్ రెడ్డి చిర్ర సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆయుర్వేదిక్ డాక్టర్ బత్తిని భార్గవికి పట్టా పురస్కారం





ఇల్లెందు ప్రభాతవార్త

పట్టు వదలని విక్రమార్కురాలిగా బిఏఎంఎస్ వైద్యురాలిగా భార్గవి కృషి ఆశయం ఉంటే సాధించనిది లేదని నిరూపించిన ఆయుర్వేదిక్ డాక్టర్ భార్గవినేటి సమాజంలో యువతీ, యువకులు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఆశయం పట్టుదల కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించి, కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు, మహా పురుషులవుతారు అనే నినాదంతో మట్టిలో మాణిక్యంలా, తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతలను తెచ్చిపెట్టిన బిఏఎంఎస్ ఆయుర్వేదిక్ డాక్టర్ బత్తిని భార్గవి అనంతపురం జిల్లా గుంతకల్ సాస ఆయుర్వేదిక్ కాలేజీలో విద్యను పూర్తిచేసిన క్రమంలో, ఆమె కృషి ఫలితంగా ఆదివారం అరుదైన ఆయుర్వేదిక్ డాక్టర్ పట్టా పురస్కారం లభించడంతో తల్లిదండ్రులు బత్తిని శోభ గౌడ్, తండ్రి సారంగపాణి గౌడ్ ఆనందోత్సవంలో మునిగిపోయారు. కన్న కూతురు బత్తిని భార్గవి నర్సంపేట సిద్ధార్థ పాఠశాల్లో మెట్రిక్ లేషన్ చదివి, త్రివేణి కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం మెడికల్ నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం గుంతకల్ మెడికల్ ఆయుర్వేదిక్ కాలేజీల్లో ఐదున్నర సంవత్సరాలుగా కఠోరంగా విద్యను పూర్తిచేసి అందరికీ ఆదర్శంగా నిలవడం విశేషం. గుండాల, ప్రభాతవార్త: గుండాల మండలానికి చెందిన బత్తిని శోభ, సారంగపాణి గౌడ్ దంపతుల గారాల ముద్దుల పట్టి బత్తిని భార్గవికి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్ మెడికల్ ఆయుర్వేదిక్ కాలేజీలో బీఏఎంఎస్ డాక్టర్ పట్టా పురస్కారం కాలేజీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా విలువైన అనంతమైన ఆయుర్వేదిక్ డాక్టర్ పట్టాను అందుకోవడం శుభ సంతోషకరమని బత్తిని సారంగపాణి తెలిపారు. తల్లిదండ్రులు శోభ సారంగిపాణి గౌడ్ మాట్లాడుతూ.. కూతురు బత్తిని భార్గవి బాల్యదశ నుండే విద్య పట్ల ఎంతో మక్కువ ఉండేదని, పట్టు వదలని కృషి, ఆశయం ఆమె ముందు పటాపంచలు చేసి, ఐదున్నర ఏండ్లు కఠినమైన విద్యను పూర్తిచేసి ఆయుర్వేదిక్ బిఏఎంఎస్ డాక్టర్ పట్టా పురస్కారం దక్కడం మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కన్న బిడ్డలు కళ్ళ ముందు తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టి ఉన్నత స్థానాలను అధిరోహించడంతో తల్లిదండ్రులకు అవధులు లేని ఆనందం కలుగుతుందని, ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవడం బత్తిని భార్గవికి పట్టా పురస్కారం లభించడంతో గుండాల మండలానికే గర్వంగా ఉందని ఆకాంక్షించారు. ఆయుర్వేదిక్ డాక్టర్ బత్తిని భార్గవి గౌడ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు శోభ బత్తిని సారంగిపాణి గౌడ్, నా భర్త దూలం సతీష్ గౌడ్, అన్నయ్య హరికృష్ణ గౌడ్, చెల్లెలు వర్షా గౌడ్ల ప్రోత్సాహంతో, విలువైన విద్య ఎంతో ముందుకు సాగిందని , వారి కృషి ఫలితంగా పట్టుదలతో బిఏఎంఎస్ విద్యను విక్రమార్కురాలిగా కోర్సు పూర్తిచేసి, గుండాల మండలానికి, మా కుటుంబ సభ్యులకు పేరు ప్రఖ్యాత లభించేలా ఎంతో శ్రమించడం జరిగిందని, ఆనందభాష్పాలతో ఉద్వేకపూర్వకంగా ఆంధ్రప్రభతో తమ అనుభవాలను పంచుకున్నారు. మట్టిలో మాణిక్యంలా ఆదివాసి ఏజెన్సీ గిరిజన గుండాల మండలంలోని తండ్రి ఆంధ్రప్రభ విలేకరిగాను విధులు నిర్వహిస్తూ, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతూ, ప్రోత్సాహం చేయడంతోనే నేడు ఎవరెస్టు శిఖరాలను అందిపుచ్చుకోవడం జరిగిందని తెలిపారు. ఏదిఏమైనాప్పటికీ ఆయుర్వేదిక్ డాక్టర్ బత్తిని భార్గవికి ముందున్న వైద్య సేవలు ప్రజలకు ఎనలేనివిగా అందించేందుకు తమకు లభించిన పట్టా పురస్కారమే నిలువెత్తు నిదర్శనమని మండలంలోని అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పలువురు ప్రశంసించడం గర్వకారణం.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గౌడ కులస్తుల సొసైటీలను పునరుద్ధరించాలి..



ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

ఆర్టికల్ 342 ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ లోని గౌడ కులస్తుల సొసైటీలను పునరుద్ధరించాలని ఏజెన్సీ గౌడ కులస్తుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకులు శ్రీరామ్ కోటయ్య, నారాటి వెంకటేశ్వర్లు, బంధం నాగయ్య, ముఖ్య సలహాదారులు కొత్త వెంకటేశ్వర్లు, డిమాండ్ చేశారు. మండలంలోని ముకుందాపురంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు రాజ్యాంగపరమైన అన్ని హక్కులను అమలు చేస్తామని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గౌడ కులస్తుల సమస్యలను ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కోసం గౌడ కులస్తులు ఐక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు. ఈ క్రమంలో ఈనెల 16న ముకుందపురం లో జరుగు ఏజెన్సీ గౌడ కులస్తుల పరిరక్షణ కమిటీ సంఘీభావ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు గాదె వెంకటేశ్వర్లు, పబ్బు శ్రీను, యాకయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, మోదం కోటయ్య, కుర్ర వెంకన్న, ఆంజనేయులు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, మల్లేష్, వెంకన్న ఉన్నారు.

## నర్సిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



ఇల్లందు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు నన్నూరి నర్సిరెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు సభ్యులు నర్సిరెడ్డి హైదరాబాదు నుండి భద్రాచలం వెళ్తున్న క్రమంలో ఆదివారం ఇల్లందులో కొద్దిసేపు ఆగి స్థానిక నాయకులతో మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా సముచితమైన స్థానం లభిస్తుందని తెలిపారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందన్నారు. సభ్యత్వంలో కూడా మొదటి స్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ కొండపల్లి రామచంద్రరావు, అడహక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ, చందావత్ రమేష్, వ్యాస్, కొడాలి శ్రీనివాస్, వేణు, రత్నాకర్, బుల్లెట్ శ్రీను, దొడ్డి కృష్ణ తదితరులు ఉన్నారు.

## ముగిసిన వట్టిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

మర్రిగూడ,9ఫిబ్రవరి,ప్రభాతవార్త:

గత వారం రోజులుగా మండలంలోని వట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిసాయి.పలు గ్రామాలనుండి ఈ పోటీలలో పాల్గొనగా, చివరగా ఎరుగండ్లపల్లి ,వట్టిపల్లి గ్రామాల టీములు ఫైనల్‌కు చేరుకొని, మొదటి బహుమతి ఎరుగండ్లపల్లి రూ.15,116లను,అలాగే వట్టిపల్లి టీం రెండవ బహుమతి రూ.10,116లను గెలుచుకోగా,టీంలకు అందజేశారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలకు దాతలుగా ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్ రూ.21,116,కొడాలి అల్వాల్ రెడ్డి రూ.20,116,సల్వోజు భిక్షమాచారి రూ.10,116,విక్రమ్ 5 వేలను అందజేశారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



గుండాల, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజులల్లో అమలు చేస్తామని ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చి14 మాసాలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్, జిల్లా నాయకులు కొమరం సీతారాములు అన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిగూడెం, చీమల గూడెం, కన్నా యిగూడెం, నరసాపురం తండా తదితర గ్రామాలలో జరిగిన గ్రూప్ మీటింగ్లలో వీరు మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకుమహాలక్ష్మి పథకం కు 2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఈ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమం కు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు పెండేకట్ల పెంటన్న, వాగబోయిన బుచ్చయ్య, పాయం ఎల్లన్న, కల్తీ ప్రమోద్, బోడ వీరు, బోడ రాము, దుగ్గి శేఖర్, చింత కోటేష్, కిసాన్ సుధాకర్, మోకాళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఉప తపాలా కార్యాలయంలో చోరీకి యత్నం

టేకులపల్లి,ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:



టేకులపల్లి ఉప తపాలా కార్యాలయంలో చోరీ యత్నం జరిగినట్టు ఉప తపాలా అధికారి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం టేకులపల్లి ఉప తపాలా అధికారి తెలిపిన వివరాల ప్రకారం శనివారం అర్ధరాత్రి కార్యాలయం తలుపులు,తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు కార్యాలయం మొత్తం వెతికారని లోపల ఎలాంటి వస్తువులు చోరీకి గురి కాలేదని తెలిపారు. ఈ ఘటనపై టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఉప తపాలా అధికారి ప్రసాద్ రెడ్డి తెలిపారు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగల కొట్టి లోన డబ్బులు దొరకపోయేసరికి కంప్యూటర్ కి సంబంధించిన మానిటర్, బార్కోడ్ స్కానర్ను డామేజ్ చేశారని పోస్టుమాస్టర్ ప్రసాద్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

## ఎంఎల్సీ ఎన్నికలలో రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ గా భూక్యా వెంకటేష్ నియామకం..

.టేకులపల్లి, ప్రభాతవార్త:

ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ , నిజామాబాద్ ,పట్టభద్రుల ఎమ్మెల్సీ నేను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం రామగుండం నియోజకవర్గం ఇంచార్జిగా" నియమించారు. కాంగ్రెస్ పార్టీ తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రామగుండం నియోజకవర్గం లో యువతను చైతన్యం చేసి పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసి మంచి గుర్తింపు పొందుతాను అని ప్రకటించారు.రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకటేష్.

## కట్టమైసమ్మ తల్లి ఆలయాన్ని ప్రజల సహకారంతో నిర్మించుకుందాం

**-సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి**



బయ్యారం,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త): మండలంలోని బయ్యారం పెద్దచెరువు కట్టపై గత కార్తికమాసంలో కొంతమంది వ్యక్తులు గుప్తనిధుల కోసం కోట మైసమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రజల సహకారంతో పునర్నిర్మించుకుందామని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కట్టమైసమ్మ విగ్రహ పరిసర ప్రాంతాలను రైతులు, నాయకులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని పునర్నిర్మించుటకు ఎమ్మెల్యే, మండల ప్రజల సహకారం తీసుకొని పెద్దచెరువు కట్టపై కట్టమైసమ్మ గుడికి పూర్వ వైభవం తెచ్చేలా గుడిని నిర్మించుకొని ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, కట్టమైసమ్మ భక్తులు, పురోహితులు పాల్గొన్నారు.

## బాధితురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**-డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**



మరిపెడ,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త): మృతు రాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని తానంచెర్ల శివారు సపావత్ తండాలో మహబూబాబాద్ జిల్లా సీరోలు ఏకలవ్య పాఠశాలలో నృత్యం చేస్తూ ఇటీవల మృతిచెందిన సపావత్ రోజా కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పెండ్లి రఘువీరారెడ్డి, యుగంధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాజుద్దీన్, నర్సింహారెడ్డి, శ్రీపాల్‌రెడ్డిలు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కంఠమహేశ్వరస్వామి వేడుకలు



మరిపెడ,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త): మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం గౌడ కులస్థులు శ్రీ కంఠమహేశ్వర స్వామి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయమే కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి టెంకాయలు కొట్టి పొట్టేలును బలిచ్చారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్రునాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాములవారి తలంబ్రాల వడ్ల ఊరేగింపు

బయ్యారం,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త):



భద్రాద్రి రామునికి ప్రతి ఏటా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలు తయారుచేయుటకు శ్రీరామభక్తులు సర్వసన్నద్ధమై భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను తయారుచేస్తారు. దానిలో భాగంగా మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజమండ్రి ఉండి భద్రాద్రి రామునికి ప్రత్యేక నిర్వహణలో సాగు వడ్లను తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో తలంబ్రాలను ప్రతి యేటా తయారు చేయడం జరుగుతుందని రామాలయ అర్చకులు సుదర్శన చార్యులు ఆదివారం తెలిపారు. వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను శుద్ధకరణతో శ్రీరామ, జయరామ, నామ స్మరణ జపం చేస్తూ తయారు చేయాలని రామ భక్తులను కోరారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అర్చక కమిటీ సభ్యులు పెద్దినేని వెంకటేశ్వరరావు దంపతులు, కృష్ణారెడ్డి, కోల్లా వెంకటేశ్వర రావు, సత్తిబాబు, తిరుపతి, వైఎస్ దంపతులు, కొల్లా బోస్, చందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

మరిపెడ,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త):



బాలికలు చదువులో రాణించాలని ముస్లిం మతపెద్దలు మౌలానా అమ్మర్ అబిద్‌లు అన్నారు. ఆదివారం మదర్సా యే ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలికల అరబ్బి పాఠశాలలో దీని ఇల్మ్ పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ దీన్ ఇల్మ్ ప్రాముఖ్యతను వివరించారు. మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాదిక్ పాషా విద్యార్థుల విద్యాభ్యాసం, నడవడిక, వారి ప్రవర్తన, మదర్స గురించి వివరించారు. మదర్సా వైస్ ప్రిన్సిపల్ హఫీజ్ సాజిద్ ఖురాన్ పూర్తిచేసిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. సదర్ సయ్యద్ సర్వర్ మత పెద్దలకు షీల్డ్‌లు బహుకరించారు. వివిధ గ్రామాల నుండి ముస్లిం మతపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముస్లిం పుర ప్రముఖులు, సీతారాంపురం, హౌసింగ్‌బోర్డు మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త): నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ప్రజలు గమనించి దరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త): బయ్యారం మండలకేంద్రంలో ఫిబ్రవరి 15న జరిగే సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహణ కమిటీ నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు





## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు ఫాసిస్ట్ శక్తులకు ఊతం

దమ్మపేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త):



తాజాగా వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఫాసిస్ట్ శక్తులకు ఊతంలాంటిదని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. దమ్మపేటలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మధ్య తరగతి, ఉద్యోగ వర్గాలు ఫాసిస్ట్ శక్తుల సెంటిమెంట్‌లను, తప్పుడు వాగ్దానాలను, అబద్ధపు ప్రచారాలను, దేశ విదేశీ కార్పరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అర్థం చేసుకోవడంలో లోపం జరుగుతుందన్నారు. కేంద్రం ఢిల్లీ ప్రభుత్వాన్ని కదలనీయకుండా చేయడం, పోలింగ్ అక్రమాలకు పాల్పడటం, ఢిల్లీ ప్రభుత్వాన్ని అవినీతి ప్రభుత్వంగా చిత్రించడానికి అన్ని రకాల సంస్థలను వాడుకోవడం, దుష్ప్రచారం చేయడం వలన 48శాతం ఓట్లతో 47సీట్లు సాధించిందని అన్నారు. అదే విధంగా ప్రతిపక్షాల అనైక్యత, 12ఏండ్ల ఆప్ పరిపాలనకు వ్యతిరేకంగా వచ్చిన సహజ సిద్ధమైన వ్యతిరేక ఫలితమన్నారు. మొత్తంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశానికి, ముఖ్యంగా ఇండియా కూటమికి కనువిప్పు కావాలని, ప్రజాస్వామిక వాదులు, దేశభక్తి యుత శక్తుల ఫాసిస్ట్ శక్తుల విషయంలో మరింతగా ప్రజలలో చైతన్యం కలిగించడానికి బాధ్యత తీసుకోవాలన్నారు. లేకుంటే దేశం మరింతగా చీకటిలోకి, విద్వేషపు మంటలలోకి జారిపోతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము తదితరులు ఉన్నారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త): అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట మండలంలో ఆదివారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో సున్నం చక్రవర్తి-సారిక దంపతుల కుమారుల పంచెకట్టు



వేడుకలో మెచ్చా పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ముకుందాపురంలో పిట్టల లక్ష్మణరావు-మరియమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మెచ్చా నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్తుపలి మండలంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

# జవాన్ శ్రీనివాస్ త్యాగాలు మరువలేనివి

**.ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

*కొణిజర్ల ఫిబ్రవరి 09 (ప్రభాత వార్త)*

:దేశ రక్షణకోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రు సైన్యంపై యుద్దాలు చేసి ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆర్మీ జవాన్ల త్యాగాలు మరువలేమని వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో ఆర్మీ జవాన్ చెల్లా.శ్రీనివాస్ గత ఏడాది రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామంలోని తన వ్యవసాయక్షేత్రంలో కుటుంబ సభ్యుల సహకారంతో ఆయన జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆదివారం వైరా ఏంఎల్ఏ రాందాస్ నాయక్, స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ సత్యమూర్తి అరుణ్ చేతుల మీదగా విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన



నివాళులర్పించారు.మృతి చెందిన ఆర్మీ జవాన్ శ్రీనివాస్ కుటుంబ వివరాలను తల్లి దండ్రులైన చెల్లా.నీతమ్మ,వెంకటేశ్వర్లునుఅడిగి తెలుసుకొన్నారు.పుట్టిన వాడు గిట్టక తప్పదని కుటుంబాన్ని ,భార్య పిల్లలను సైతం వదిలి దేశభక్తిపై ప్రేమతో ప్రజల రక్షణకై బోర్డర్ లో ఆర్మీ జవన్ గా ఉద్యోగం చేస్తారని యుద్దంలో వారు మరణం పొందినా ప్రజల గుండెల్లో ఎప్పుడు పదిలంగానే వుంటారని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చెల్లా.అంజయ్య,కృష్ణయ్య నీలమ్మ,దేవి,లోకేష్, హర్షిత,ప్రణవి,సంపూర్ణ,గాయిత్రి లను ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ ఓదార్చారు.ఎప్పుడు మీకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు పేట్ల.కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొర్రా. రాజశేఖర్,సూరంపల్లి.రామారావు,ప్రధానోపాధ్యాయులు అచ్యుత్ రమణారావు, కోసూరి.శ్రీనివాసరావు,చేరుకుమల్ల.రవి,గుండ్ల.కోటేశ్వరరావు, చింతనిప్పు.నరసింహారావు, కమటం.రేణుక,రాయల.పుల్లయ్య,ఐవిఒ జిల్లా అధ్యక్షులు జిడుగు. హనుమంతు రావు,గోపాల్ రావు,సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు ధమ్మలపాటి.సుధాకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ.శ్రీనివాస్,వెంకన్న, పి.వెంకటరాజు,చల్లా.నరసింహారావు,భద్రాజి,సత్యనారాయణ,ఎల్లయ్య,గోగుల.ఉపేందర్ పాల్గొని నివాళులు అర్పించారు.

# పాఠశాల నుంచి ఆలస్యంగా వచ్చాడని చావబాదిన తండ్రి

**అపస్మారక స్థితిలోకి వెళ్లిన కొడుకు**

**భానుప్రసాద్ మృతి**

**అంత్యక్రియలను అడ్డుకున్న పోలీసులు..**

**పోస్టుమార్టం అనంతరం ఆరెగూడెంలో**

**ముగిసిన బాలుడి అంత్యక్రియలు**

*చౌటుప్పల్, ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)*

పాఠశాల నుంచి ఆలస్యంగా ఇంటికి వచ్చాడన్న అక్కసుతో కొడుకును కన్న తండ్రి చావ బాదిన సంఘటన చౌటుప్పల్ మండలం ఆరెగూడెంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఆరెగూడెంకు చెందిన కట్ట సైదులు కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని బంగారిగడ్డ ప్రాంతంలో ఇంటి నిర్మాణం చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య నాగమణితో పాటు ముగ్గురు కుమారులు కలరు. చిన్న కుమారుడు కట్ట భానుప్రసాద్(14) స్థానిక అన్నా మెమోరియల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. శనివారం పాఠశాల వార్షికోత్సవం కావడంతో ఇంటికి ఆలస్యంగా వచ్చాడు. అప్పటికే వ్యవసాయ పనులు



ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి సైదులు మద్యం మత్తులో తూలియాడుతూ ఆలస్యంగా వచ్చాడని కొడుకుని చావ బాదాడు. దెబ్బలను భరించలేక బయటికి వెళ్లిపోయిన కుమారుడు కొద్ది సేపటి తర్వాత తండ్రి కోపం తగ్గిందని తిరిగి ఇంటికి వచ్చాడు. తిరిగి మళ్లీ కొట్టడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించి వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ఉన్న వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఆరెగూడెంకు తరలించారు. అదే రాత్రి అంత్యక్రియలను నిర్వహించేందుకు స్మాశాన వాటికకు వెళ్లిన తర్వాత విషయం తెలుసుకున్న పోలీసులు అంత్యక్రియలను అడ్డుకున్నారు. తండ్రి కొట్టడంతోనే భానుప్రసాద్ మృతి చెందాడని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పోలీసులు చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ గ్రామస్తులు, కుటుంబ సభ్యులను ఒప్పించి పోస్టుమార్టంకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనికావేశంతో తండ్రి కొట్టడంతోనే చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందాడన్న విషయం ఆరెగూడెంలో దావానలంలా వ్యాపించడంతో తండోపతండాలుగా ప్రజలు మృతుని నివాసానికి చేరుకున్నారు. మృతుని తల్లి రోధనలను చూసి ప్రతి ఒక్కరు కన్నీళ్ల పర్యాంతమయ్యారు. పోస్టుమార్టం అనతరం ఆదివారం ఆరెగూడెం గ్రామంలో అశృనయనాల మధ్య భానుప్రసాద్ అంత్యక్రియలు ముగిశాయి. కాగా మృతుని తల్లి నాగమణి ఫిర్యాదే మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

# గిరిజనులకు న్యాయం చేయని కలెక్టర్‌ను బదిలీ చేయాలి

**-జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు**

**హుస్సేన్‌నాయక్‌కు వినతి**

*మహబూబాబాద్,ఫిబ్రవరి9,(ప్రభాతవార్త):*

మహబూబాబాద్ జిల్లాలో గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించలేని జిల్లా కలెక్టర్‌ను బదిలీ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను కోరారు. ఆదివారం సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అతిపెద్ద గిరిజన జిల్లా అని జిల్లాలో ఉన్న బడుగు బలహీన వర్గాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ కులాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు. గిరిజన జిల్లాలో ప్రజలకు, యువకులకు ఆదర్శంగా నిలువాల్సిన కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ చేయలేకపోతున్నారని ఏ ఒక్క ఫైల్స్ ముందుకు కదలడంలేదని ఆరోపించారు. జిల్లాలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురవున్నా కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాలో భూకబ్జాదారులు అక్రమ నిర్మాణాలు ,



లేఅవుట్‌లు చేపడుతున్నా పట్టించుకవోడం లేదని, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా పాస్‌పుస్తకాల విషయంలో అవకతవకలు జరిగినా సమస్యను పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు. జిల్లాలోని గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నా ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ఫిజులు నియంత్రించడంలో విఫలం చెందారన్నారు. నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో ఔట్‌సోర్సింగ్ విధానంలో 70శ పైగా ఉద్యోగాలు సంవత్సరం కావోస్తున్నా భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. చెరువులను, చెరువు శిఖం భూములు కబ్జాకోరల్లో చిక్కుకున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కబ్జాదారుల వివరాలను ఆధారాలతో కలెక్టర్‌కు వివరించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో కిందిస్థాయి ఉద్యోగులు సమయ పాలన పాటించకుండా వ్యవహరిస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్‌కు ఎంతో దూరం నుండి ప్రజలు ఆశతో వచ్చి సమస్య విన్నవించుకుంటే ఏ ఒక్క ధరఖాస్తు కూడా పరిష్కరించబడడం లేదన్నారు. ఆయన వెంట సంఘం పట్టణ అధ్యక్షులు ధరావత్ హతిరాంనాయక్, వీరన్న, శంకర్, చంద్రు, దేనియా, చందు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



*వైరా,ఫిబ్రవరి09,(ప్రభాతవార్త):*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నివాసం ఉంటున్న సుగ్గల నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు. దీంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు అంగీకరించిన కుమారులు సుగ్గల నరేందర్, సుగ్గల సురేందర్‌లను పలువురు అభినందించారు. డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ నేత్రదానం చేయాలని ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అంధులకు కంటిచూపు ప్రసాదిస్తుందని, మరణానంతరం 6 నుండి 8గంటల్లోగా నేత్రదానం చేయాలని నేత్రదానం అనగా నల్లటి కనుగుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయడం మాత్రమే అన్నారు. కనుగుడ్డును పూర్తిగా తీయరని తెలిపారు. నేత్రనిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుంటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూరిసత, తాటికొండ రాము, పోలా శ్రీనివాసరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, సందీప్, ఆప్తాలమిక్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, గజ్జల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం

*వైరా,ఫిబ్రవరి09,(ప్రభాతవార్త):*



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వరనయంలో రాయగూడెం గ్రామంలో క్యాంపు చైరమన్ లయన్ కొర్లకంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ప్రారంభించి నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 200 మంది పేషెంట్స్ స్క్రీనింగ్ నిర్వహించారు. డాక్టర్ జి.రవిచంద్ర ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో సుమారు 50మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు. ఉచిత కంటి వైద్యశిబిరంకు ఉచితంగా మందులను ఒరుగంటి నారాయణరావు, మల్లికార్జున మెడికల్స్ గొల్ల నాగేశ్వరరావు, సాయి మెడికల్స్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఆప్తమాలజి వుంద్రు శ్యామ్‌బాబు, వై.బుచ్చిరామారావు, కె.గోపి, నాగేశ్వరరావు, చిన్న మధు, హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన సత్తెమ్మ తల్లి దేవాలయం

## నేటి నుంచి మూడు రోజులు జాతర ఉత్సవాలు

సత్తుపల్లి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం, చెరుకుపల్లి, గ్రామాల మధ్యలో నెలకొని ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి దేవాలయం జాతర ఉత్సవాలకు దేవాలయ కమిటీ అధ్యక్షులు నరుకుల్ల అప్పారావ ఆధ్వర్యంలో కమిటీ బాధ్యులు ముస్తాబు చేశారు. దట్టమైన అటవీ ప్రాంతంలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నెలకొ నీ ఉన్న సత్తెమ్మ తల్లి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారుగా కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం అమ్మవారి సన్నిధిలో జాతర ఉత్సవాలు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఉంటారు ఈ ఏడాది కూడా అమ్మవారి వారి సన్నిధిలో సోమ, మంగళ, బుధవారాలు మూడు రోజులకు పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు నరుకుల్ల అప్పారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు అప్పారావు తెలిపారు. అమ్మవారి సన్నిధిలో భోజనశాల చుట్టూ, కోతులు బారిన పడకుండా చుట్టూ మెస్సును



ఏర్పాటు చేయడంతో పాటు దేవాలయం గర్భగుడిలో టైల్స్ తో సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దారు. ఈ మూడు రోజులు పాటు జరిగే జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాలైనకిష్టారం చెరుకుపల్లి యాతాలకుంట, అన్నపురెడ్డిపల్లి, పెంట్లం, లంకపల్లి మండల పాడు సత్తుపల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందుతుంటారు. మూడు రోజులు పాటు జరిగే ఈ జాతర ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిరోజు వివిధ రూపాల్లో అలంకరించి అభిషేకాలు నైవేద్యాలు తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు రాత్రిళ్ళు భక్తు లు తి ల కించటానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలోసాంస్క ృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవాలయ నిర్మాణ ఏర్పాట్లకు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేసిన గ్రామ ప్రముఖులను జాతర చివరి రోజు అయినాబుధవారం నాడు అమ్మవారి సన్నిధిలో దాతలను ఘనంగా సన్మానం చేయుటకు ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సై



తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

తల్లాడలోని దగ్గుల భద్రారెడ్డి కుమార్తె మౌనిక వివాహ వేడుకకు ఎస్సై బి. కొండలరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి హాజరై నూతన జంటను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి దుస్తులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నంబూరి నారాయణరావు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జర్నలీస్టులు ఎండి. బహదూర్, జి. నారాయణ,కె. సురేందర్‌రెడ్డి, పిఆర్‌టియు నాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, గుర్రం గుణాకర్, కానిస్టేబుల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్ కుటుంబరావు మృతి పట్ల సంతాపం

కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



కల్లూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన కండక్టర్ మొండ్రు కుటుంబరావు ఆదివారం ఆకస్మికంగా మృతిచెందారు. ఆయన మృతి పట్ల కల్లూరు అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కండక్టర్ ఆకస్మిక మృతితో అంబేద్కర్ నగర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు ఉత్తమ అవార్డులు

మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ మేళ్లచెరువు గనులకు, గనులలో పాటిస్తున్న ఉత్తమ పద్దతులకు, పర్యవేక్షణకు, కార్పోరేట్ రెస్పాన్‌బిలిటీ సేవా కార్యక్రమాలకు ఆదివారం ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైద్రాబాద్ రీజియన్ వారు శంషాబాద్‌లో నిర వ్రహించిన 30వ గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్సవాల ముగింపు సభలలో ఉత్తమ అవార్డులు, వివిధ విభాగాల 10 బహుమతులను ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ మైన్స్ టి.ఎన్.శర్మ చేతుల మీదుగా మై హోం టెక్నికల్ డైరెక్టర్ నారంగ్, చంద్రశేఖర్ పాండ్యేలు అందుకున్నారు.

## మందా కృష్ణ మాదిగను కలిసిన ఏపూరి



తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగను ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, బచ్చలకూర వెంకటేశ్వరరావు, కూరపాటి సునీల్, కొలికపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలకు పైగా మాదిగల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు చేసిన కృష్ణ మాదిగ శ్రమకు ఫలితం దక్కిందని, త్వరలో లక్షలాది డప్పుల కార్యక్రమానికి ప్రతి మాదిగ సోదరుడు డప్పుతో ప్రతి పల్లె నుండి హైదరాబాద్ తరలివెళ్ళటం కోసం సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి



కల్లూరు, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన దేవవరపు సత్యనారాయణ, నాగమణిల కుమారుడి వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులను ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.సత్తుపల్లి ఎమ్మెల్యేగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలిచినందున దేవవరపు అభిలాషరావు ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై, మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## అవి చిరుత పులి అడుగులు కావు... అటవీశాఖ అధికారులు



పెనుబల్లి, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల పరిధిలోని రాథోని చెరువు వద్ద పాద ముద్రలు కనిపించడంతో స్థానిక ప్రజలు పులి అడుగులుగా అనుమానించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆదివారం అటవీశాఖ అధికారులు డిఆర్ఓ



సురేష్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ కాలు, బీట్ అధికారులు అరుణ కుమారి, ప్రసాద్‌లు పరిశీలించి, చిరుత పాదముద్రలు కాదని నిర్ధారించారు. నక్కలు, వాటి పిల్లలు పాద ముద్రలుగా నిర్ధారించారు. చిరుత పాద ముద్రలు నక్క పాద ముద్రలని తెలపడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ పెనుబల్లి మండలంలోని పులి గుండాల అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచార ఆనవాళ్లు ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని రైతులను, రైతు కూలీలను, స్థానిక ప్రజలను అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఇలాగే ఏమైనా అనుమానాలుంటే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## తల్లాడ ఎంపిఓగా సురేష్

తల్లాడ, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త



తల్లాడ మండల పరిషత్ అధికారిగా వై. సురేష్ బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు పనిచేసిన కొండపల్లి శ్రీదేవి ఖమ్మం రూరల్ మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు తీసుకున్న సురేష్ బదిలీల్లో భాగంగా తల్లాడ ఎంపిఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి సురేష్‌కు స్వీట్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌విఎంయు కృష్ణారావు, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, ఏపిఓ కోటయ్య, చిప్పలరాజు, ఆఫీస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సంపూర్ణంగా విజయవంతం

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు జరిగిన 26వ నెల నెల ఉచిత వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 168 మంది రోగులకు వైద్యులు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బిపి, ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్‌లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ చీకోటి భారవి ఎండి, డిఎం, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ప్రముఖ వైద్యులు డాక్టర్

సుబ్బారావు 126 మందికి బిపి, షుగర్‌తో పాటు జీర్ణకోశ వ్యాధులకు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. అలాగే, మరో 42 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్



వారిచే కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్బంగా ఎన్‌జిఆర్ పౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరంకు ప్రతి నెల ప్రజల నుంచి విశేషంగా స్పందన లభిస్తోందన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

భవిష్యత్‌లో వీటికి అనుభందంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. వైద్య సేవలను అందించిన వైద్యలకు, సిబ్బంది, వాలంటీర్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెల రెండవ ఆదివారం షుగర్, బిపి జనరల్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలకు బిపి చెకప్ మాత్రలు వేసుకునే విధానంలో సేవలు అందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ తరుపున ఆయన ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు దండా సూర్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు వల్లంచెట్ల భాస్కరరావు, దండా సైదారావు, ఎస్‌కే.జమాల్‌పాషా, షేక్.అబ్దుల్‌రహీం, మంకెనపల్లి నర్సింహారావు, ఏలూరి కోదండరామారావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# 200 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో ఆదివారం రాయగూడెం గ్రామం లోని జెడ్పీ హైస్కూల్ నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు

ప్రారంభించారు. ఈ కంటి వైద్య శిభిరంలో 200 మందికి కంటి వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. అలాగే, 30మందికి కంటి ఆపరేషన్‌లు అవసరమని వైద్యులు గుర్తించారు. కంటి సమస్యల బాధితులకు ఆపరేషన్‌లను వైరా లోని లయన్స్ కంటి ఆసుపత్రి నందు



నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిభిరం ద్వారా స్దానికులకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు వైద్య పరమైన సలహాలు, సూచనలు ఇస్తూ కంటి సమస్యల పై అవగాహన కల్పించినట్లు చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిభిరానికి నేలకొండపల్లికి చెందిన శ్రీమల్లిఖార్జున మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొర్లకుంట నాగేశ్వరరావు, లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు శ్యాంబాబు, ఆప్తామాలజి డాక్టర్ రవిచంద్ర, లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది జి.నాగేశ్వరరావు, కే.గోపి, చిన్న, గ్రామ పెద్దలు నంబూరి రామారావు, బైరు లక్ష్మీనారాయణ, నంబూరి నరేందర్, బోయిన సారధి, గురవయ్య, వెంకటేశ్వర్లు, పానకాలు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యా కోర్సులను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలి

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించే వృత్తి విద్యా కోర్సులను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు, వ్యాపార ప్రముఖుడు స్వర్గీయ ఈగా వెంకటేశ్వరరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని వారిచే స్దాపించబడిన వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, ద్వితీయ సంవత్సరం విద్యార్ధులకు ఆదివారం ఆకళాశాల ఆవరణ నందు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంకు ముఖ్యఅతిధిగా జిల్లా డిసిహెచ్ఎస్ ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, విశిష్ట అతిధులుగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల




సీతారాములు, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎల్‌పిజి సేల్స్ ఆఫీసర్ అంకుర్, గౌరవ అతిధులుగా వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతంలో వృత్తి విద్యా కోర్సులను ఏర్పాటు చేసిన స్వర్గీయ ఈగా వెంకటేశ్వరరావు సేవలను వక్తలు ఘనంగా కొనియాడారు. ఈ కళాశాల నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులకు డాక్టర్ రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతులను అందచేసారు. ఈ సందర్బంగా ముఖ్యఅతిధి డాక్టర్ రాజశేఖర్‌గౌడ్, విశిష్ఠ అతిధులు నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఖమ్మం, నల్గొడం జిల్లాల ఎల్‌పిజి సేల్స్ ఆఫీసర్ అంకుర్‌లకు నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వసుంధర ఒకేషనల్ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రతినిధులు కుమార్ ఆనందకుమార్, కన్యాకుమారి, విజయకుమారి, ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ దుర్గ, సిబ్బంది సుగుణ, నవ్య, శ్రీలత, విద్యార్ధినీ, విద్యార్ధులు పాల్గొన్నారు. అనంతరం కళాశాల విద్యార్ధులు ప్రదర్శించిన వివిధ కళాప్రదర్శనలు అందరిని అలరించాయి.

# కార్పోరేట్ స్ధాయిలో వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## -డిసిహెచ్‌వో రాజశేఖర్‌గౌడ్

<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
జిల్లా లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లలో కార్పోరేట్ స్ధాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డిసిహెచ్‌వో) డాక్టర్ కే.రాజశేఖర్‌గౌడ్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపలి ్ల లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. హస్పిటల్ రికార్డులను ఆయన పరిశీలించారు. వార్డులకు వెళ్ళి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హస్పిటల్స్ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వం వైద్యంకు పెద్ద పీట వేస్తుందని ఆయన చెప్పారు. జిల్లా లోని హస్పిటల్ ్స లో



మందుల కొరత లేదన్నారు. ప్రతి హస్పిటల్‌కు వచ్చే మందులను ఈ-ఔషద్ పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు ఆయన చెప్పారు. హస్పిటల్‌లో మందులు ఉన్నాయా లేవా అనే విషయం పోర్టల్‌లో చేస్తే తెలిసి పోతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ దవాఖానాలకు రోగుల సంఖ్య పెరిగే విధంగా సేవలను అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి హస్పిటల్‌లో పారిశుద్ధ ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి పిహెచ్‌సికి ప్రహరిగోడ, ఆర్‌వో ప్లాంట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి రఘురామిరెడ్డిని కోరగా నిధులు మంజూర్ చేయించారని




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# జర్నలిస్టుల ఇళ్ళ స్దలాల కోసం వినతిపత్రం అందజేత



<u>*నేలకొండపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:*</u>
జర్నలిస్టులకు ఇళ్ళ స్దలాలు ఇప్పించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి ఆదివారం ఖమ్మం లోని మంత్రి క్యాంప్ ఆఫీస్ నందు నేలకొండపల్లి, కూసుమంచి జర్నలిస్టులు కల్సి వినతిపత్రం అందచేసారు. ఇళ్ళ స్దలాలు సమస్యను పరిష్కరించాలని వారు దయాకర్‌రెడ్డికి వివరించి చెప్పారు. ఇందుకు స్పందించిన దయాకర్‌రెడ్డి జర్నలిస్టుల కోరిక మేరకు స్దానికంగా ఇళ్ళ స్దలాలు ఇప్పించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ళ కోటయ్య,డేగల వెంకటేశ్వరరావు, ఎస్.నర్సింహరావు, మందుల నాగరాజు, వనం అచ్యుతరావు, గంజికుంట్ల వెంకన్న, గొలుసు ఆంజనేయులు, ఉపేందర్, మాతంగి భార్గవ్, సతీష్, లక్ష్మణ్, సైదులు, రామచంద్రర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల ఎదుర్కోళ్ల ఉత్సవం



<u>*మేళ్లచెరువు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త*</u>
మండలంలోని ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీసీతా సమేత రామచంద్రస్వామి లక్ష్మణ హనుమా ఆలయంలో వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవముల కార్యక్రమాల్లో భా గంగా ఆదివారం స్వామివారికి, అమ్మవారికి వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, ఎదుర్కోళ్ల ఉత్సవములు, రామాయణ హవనము, మూలమంత్ర హోమము లు, పరివార హోమములు, నిత్యపూర్ణాహుతి, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణములు, మహాకుంభ ఆరాధనలు, ద్వారతోరణపూజలు, మంగళహారతులు, దైవ నామ స్మరణ భజనలు, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. చెరుకువాడ పద ్మ వెంకటేశ్వరరావు దంపతులు పీటల పై ఆశీనులు కాగా ఈ కార్య క్రమాల్లో జనరల్ మేనేజర్ సీతారామిరెడ్డి దంపతులు,సెక్యూరిటీ డీజిఎం, ఆలయ సెక్రటరీ వెంకటేశ్వర్లు దంపతులు,భాస్కరాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,బొర్రా రాజగోపాలం,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం జాతరకు తరలివచ్చిన జనప్రవాహం

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ఏడవ రోజు పోటెత్తిన భక్తులు**

**-అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఆశేష భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ముగూడెంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఆదివారం భక్తులు పోటెత్తారు. దుమ్ముగూడెం గ్రామం భక్తజన సంద్రంతో మునిగింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన అమ్మవారి జాతర ఆదివారం ఏడవ రోజుకు చేరుకుంది. ఆదివారం సెలవు దినం అవ్వడం వలన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం అమ్మవారికి దుమ్ముగూడెం వాస్తవ్యుడు ప్రస్తుతం భద్రాచలంలో ఉంటున్న దల్లి ఆనందప్రభాకర్‌రెడ్డి, శివలీల దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కులగుర్త సుందరి కృష్ణకిషోర్ కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర, పూలమాలలతో మధ్యాహ్నం అలంకరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం అమ్మవారికి దుమ్ముగూడెం గ్రామానికి చెందిన నీలపు ఎరకయ్యరెడ్డి, సీతారావమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు, బాలసుబ్రహ్మణంరెడ్డి, ఉమారాణి ఇచ్చిన నూతన పట్టుచీర, పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమా లను నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దేవాలయం ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్క గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.


**-అలరించిన పల్సర్‌బాక్ ఝాన్సీ డాన్స్ హంగామా**

జాతర మహోత్సవాలలోని సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం రాత్రి 8.30గంటలకు నిర్వహించిన శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్ విశాఖపట్నం కళాకారిణి పల్సర్‌బైక్ ఝాన్సీ మరియు రమేష్‌మాస్టర్ నిర్వహించిన డాన్స్ హంగామా ప్రేక్షకులను అలరించింది. సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది ప్రేక్షకులు, కళాకారులు దుమ్ముగూడెం గ్రామం తరలి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు.

# నాకు న్యాయం చేయండి ..!

**-వైరల్‌గా మారిన ఓ యువతి సెల్ఫీ వీడియో**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని యువ న్యాయవాది తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన యువతిని నేనే అని ఎట్టకేలకు సదరు యువతి ఆదివారం సాయంత్రం ఒక సెల్ఫీ వీడియోను విడుదల చేసింది. అందులో తనకు ఆయనతో పరిచయం ఎలా ఏర్పడింది, తనను పెళ్లి చేసుకుంటానని ఎలా మోసం చేసాడు, తదుపరిగా యువతి జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి జరిగిన విషయాన్ని వివరించినట్లుగా తెలిపింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం భద్రాచలం టౌన్ పోలీసులను సంప్రదించి జరిగిన విషయాన్ని తెలియ జేసానని, అనంతరం ఆ న్యాయవాదిని పోలీసులు స్టేషన్ కి పిలిపించి జరిగిన విషయం పై వివరణ కోరి ఇరువర్గాలు మాట్లాడుకొని విషయాన్ని సెటిల్ చేసుకోవాలని టౌన్ సీఐ తెలిపారని, పోలీసులు విషయాన్ని సెటిల్ చేసుకోమని చెప్పినప్పటికి తాను అందుకు భిన్నంగా వ్యవహారిస్తూ ముందేమో పెళ్లి చేసుకుంటానని చెప్పి, మొహం చాటేస్తా నేను పెళ్లి చేసుకోను.. నీకు ఇష్టం వచ్చింది చేసుకో అని సదరు యువకుడు యువతీతో తెగించి చెప్పాడని, అందుకే తాను కూడా విసిగి పోయి టౌన్ పోలీస్ స్టేషన్ లో తనపై ఫిర్యాదు చేసానని, అదే రోజు పోలీసులు కేసు నమోదు చేసారని, కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న యువ న్యాయవాది పరరాయ్యాడని, వీలైనంత త్వరగా పోలీసులు తనని పట్టుకొని తనకు న్యాయం చేయాలంటూ ఆ వీడియోలో తన బాధను, ఆవేదనను వెళ్ళగక్కింది.

# ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్ధిని

**పరామర్శించిన పిడిఎస్‌యు బృందం**

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 9, ప్రభాత వార్త:



ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుట్ పాయిజన్ సంఘటనలు రోజురోజుకి పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ,గురుకులాల్లో వసతి గృహాల్లో ,హాస్టల్లో విద్యార్థులకు అన్నంలో పురుగులు రావడం.ఆహార కల్తీ జరగటం,ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొంత కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో చోట్ల ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటన చూస్తూ ఉన్నాం. తాజాగా ఖమ్మం జిల్లాలో వైరా లో ఉన్న ఎస్సీ గురుకులంలో మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న జి. రమ్య అనే విద్యార్థిని ఫుడ్ పాయిజన్ కు గురి కావడంతో ఆ విద్యార్థుని పిడి ఎస్ యు ప్రతినిధి బృందం ఆదివారం ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న విద్యార్థిని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్ యూనిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ.... ఆర్థిక స్తోమత లేని పేదలు ఎందరో తమకన్నా బిడ్డలను భవిష్యత్తు కోసం ప్రభుత్వ విద్యనే ఆధారమని భావించి సంక్షేమ హాస్టల్లో, గురుకులాల పాఠశాలలో చేర్పిస్తుంటే ప్రభుత్వం అయితే, పేద విద్యార్థులకు మంచి విద్య అందించడానికి అండగా ఉంటూ ఉచిత వైద్యం వసతి భోజనం అందిస్తూ పేద విద్యార్థుల విద్య వికాసానికి తోడ్పాటును, బాల బాలికలకు కార్పొరేట్ సాయి విద్యను అందిస్తున్నామని చెప్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ లాంటి గురుకులాలకు వసతి గృహాలకు ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అధికారులు పర్యవేక్షణ లేదని! మాటలు చెప్తున్నా ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రాణాలు పోయిన పట్టించుకోరా అని ప్రభుత్వంపై వారు ఆవేదం వ్యక్తం చేశారు...ఖమ్మం జిల్లాలో వైరా ఎస్ సి గురుకులంలో జరిగిన విద్యార్థిని సంఘటనపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని. ఆ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని. ఇప్పటివరకు స్పందించని ప్రిన్సిపల్ , ఆర్ సి ఓ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

# ఈ నెల 13న మారాయిగూడెం సమ్మక్కసారలమ్మ జాతర

**-ధ్వజస్థంభ ఆవిష్కరణకు హాజరు కావాలని రేగాకు ఆహ్వానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మినీ మేడారంగా పేరొందిన దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో వెలసిన శ్రీసమ్మక్క సారలమ్మల జాతర ఈ నెల 13వ తేదీ నుంచి అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వహకులు ఏర్పాట్లు ముమ్మర పరిచారు. దేవస్థానం ఆవరణంలో నూతన ధ్వజస్థంభాన్ని ఆవిష్కరిస్తున్న తరుణంలో జాతరకు, ధ్వజస్థంభ ఆవిష్కరణకు రావాలని బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాజీ ప్రభుత్వ విఫ్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహకులు అపక వీర్రాజు, మడకం ప్రసాద్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీపాషాలు ఉన్నారు.

# ఆ జ్ఞాపకాలన్ని మధురాతి మధురం

**-దుమ్ముగూడెంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు**

**-1989,1993,2002 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా దుమ్ముగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. దుమ్ముగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1989, 1993, 2002 సంవత్సరాలలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం దుమ్ముగూడెంలో వివిధ కార్యక్రమాలలో కలుసుకుని ఆనందంగా గడిపారు. గత జ్ఞాపకాలను, బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఒకరికొకరు ఆనందంగా పలకరించుకుంటూ ఉల్లాసంగా, గడిపారు. తమకు పాఠాలు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుని వారి సమక్షంలో ఆనాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



తేదీ 10 ఫిబ్రవరి 25 సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.